రిపోర్టర్లు కావలెను
తొలి సమయం
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న 'తొలి సమయం' మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పింస్తోంది. రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9000689544, 7569944360 నంబర్లకు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.



దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!

సంపుటి : 02 సంచిక : 295 గురువారం13-11-2025 ఎడిటర్ వేముల అయోధ్య రాములు పేజీలు : 6 వెల : 5/-


# వైభోగం... కమనీయం... బ్రహ్మోత్సవం



- ఆధ్యాత్మిక సువాసనతో పరిమళించిన రెడ్యాల పంచమోత్సవం..
- అత్యంత అద్భుతంగా 3 వ రోజు జరిగిన లోక కల్యాణంకై సుదర్శన యాగం..
- రాష్ట్ర సంవిధాన్ కమిటీ సభ్యులు,

మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన వేడుకలు..



## 'ఢిల్లీ పేలుడు కిరాతక ఉగ్ర ఘాతుకం'

# విచారణను వేగవంతంగా చేపట్టాలి



ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన పేలుడు వెనుక ఎవరున్నా విడిచిపెట్టేదిలేదని ప్రధాని మోదీ హెచ్చరించిన వేళ, తాజాగా కేంద్ర హెూంమంత్రి అమిత్ షా కూడా అదే శైలిలో స్పందించారు. ఈ దాడి వెనుక ఉన్న ప్రతి ఒక్కరిని వేటాడాలని అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో ఢిల్లీతో పాటు దేశవ్యాప్తంగా ఇతర ప్రాంతాల్లో భద్రతపై ఉన్నతాధికారులతో మంగళవారం రెండు సమీక్ష సమావేశాలు నిర్వహించారు. ఈ క్రమంలో పేలుడు జరిగిన తర్వాత నెలకొన్న పరిస్థితుల గురించి ఉన్నతాధికారులు అమిత్ షాకు వివరించారు. అనంతరం ఆయన ఎక్స్‌లో ట్వీట్ చేశారు. 'సోమవారం సాయంత్రం ఢిల్లీలో కారు పేలుడు ఘటనపై సీనియర్ స్థాయి అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించాను. ఈ దుర్ఘటనకు పాల్పడిన ప్రతి నిందితుడిని వేటాడాలని అధికారులను ఆదేశించాను. పేలుడు ఘటనలో భాగస్వామ్యం ఉన్న ప్రతి ఒక్కరిపై దర్యాప్తు సంస్థలు ఉక్కుపాదం మోపుతాయి' అని అమిత్ షా ట్వీట్‌లో రాసుకొచ్చారు. ఈ మొత్తం ఘటనపై దర్యాప్తు చేయడానికి

మిగతా 2లో

# కేంద్రం వైఫల్యం వల్లే ఢిల్లీలో పేలుడు- ఉగ్రమూకలకు భయాన్ని కలిగించేలా దోషులను శిక్షించాలి: ఖర్గే



# డిసెంబర్ 6న భారీ ఉగ్రదాడికి ఉమర్ ప్లాన్



ఢిల్లీ పేలుడుకు కారణమని భావిస్తున్న డాక్టర్ ఉమర్ నబీ భారీ ఉగ్రదాడికి కుట్ర పన్నినట్లు అధికారులు గుర్తించారు. బాబ్రీ మసీదు కూల్చివేతకు ప్రతీకారంగా డిసెంబర్ 6న భారీ బాంబ్ బ్లాస్ట్‌లకు ప్లాన్ చేసినట్లు అధికారులు బుధవారం తెలిపారు. ఫరీదాబాద్ కేంద్రంగా జైషే మహమ్మద్ ఉగ్రసంస్థకు అనుబంధంగా పనిచేస్తున్న వైద్యులను, వ్యక్తులను, వారి కుటుంబ సభ్యులు, స్నేహితులను, పొరుగువారిని పోలీసులు తమదైన రీతిలో విచారించగా, ఈ ఉగ్ర కుట్ర బయటపడినట్లు అధికారులు వెల్లడించారు.

బిగ్ టెర్రర్ నెట్‌వర్క్

నవంబర్ 10న ఢిల్లీలోని ఎర్రకోట మెట్రో స్టేషన్ సమీపంలో భారీ స్థాయిలో కారు పేలుడు జరిగింది. ఈ ఘటనలో ఇప్పటి వరకు 12 మంది మరణించగా, ఇంకా అనేక మంది ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అయితే ఈ పేలుడుకు కారణమని భావిస్తున్న ఉమర్ నబీ దక్షిణ కశ్మీర్‌లోని పుల్వామా జిల్లాకు చెందినవాడు. ఈ 28 ఏళ్ల వైట్ కాలర్ ఉగ్రవాది- కశ్మీర్, హరియాణా, ఉత్తరప్రదేశ్‌లో విస్తరించి ఉన్న ఉగ్రవాదలు నెట్‌వర్క్‌లో కీలకంగా ఉన్నాడు. ఇక ఫరీదాబాద్‌లోని అల్ ఫలా విశ్వవిద్యాలయంలో బోధించే డాక్టర్ ముజమ్మిల్ అహ్మద్ గనై అలియాస్ ముసైబ్ అరెస్టుతో కీలక విషయాలు వెలుగుచూశాయి. అతని గదిలోంచి ఏకంగా 360 కిలోల అమ్మోనియం నైట్రేట్ దొరికింది. దీనితో ఉమర్ భయాందోళనకు గురయ్యాడని, దీనితో ప్రమాదవశాత్తు పేలుడు జరిగిందని అధికారులు తెలిపారు."ఉమర్ నబీకి మంచి విద్యా రికార్డు ఉంది. జమ్మూకశ్మీర్ పోలీసులు అరెస్టు చేసిన ఎనిమిది మందిలో ఒకడైన గనైతో 2021లో ఉమర్‌కు పరిచయం ఏర్పడింది. వీరు నిషేధిత జైషే మొహమ్మద్ ఉగ్రవాదులతో కలిశారు. ఆ తరువాత ఉమర్, గనైతో కలిసి అమ్మోనియం నైట్రేట్, పొటాషియం నైట్రేట్, సల్ఫర్ లాంటి పేలుడు పదార్థాలను సేకరించడం ప్రారంభించాడు. వాటిని అల్ ఫలా యూనివర్సిటీ క్యాంపస్‌లో, ఆ చుట్టుపక్కల ప్రాంతాల్లో నిల్వ చేయడం ప్రారంభించాడు. ఆ తరువాత అతను తన డిసెంబర్ ఉగ్రదాడి ప్రణాళిక గురించి ఇతరులకు

మిగతా 2లో

# లారీ వాహనాలపై భారీగా పెనాల్టీ వేయండి: అధికారులకు మంత్రి పొన్నం



**-నిబంధనలు ఉల్లంగిస్తున్న వాహనాలపై పెనాల్టీ విధించాలన్న మంత్రి**
**-ఓవర్ లోడింగ్ వాహనాలు సీజ్ అయ్యేలా కఠిన చర్యలు తీసుకోవాలని సూచన**
**-మహిళా ఆటోలకు అనుమతులు ఇచ్చేందుకు సానుకూలంగా ఉన్నట్లు వెల్లడి**

రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తున్న వాహనాలపై భారీగా పెనాల్టీ విధించాలని స్పష్టం చేశారు. ఓవర్ లోడింగ్ వాహనాలు సీజ్ అయ్యేలా కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. బుధవారం ఆయన రవాణా శాఖపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, రవాణా శాఖలో ఎన్‌ఫోర్స్‌మెంట్ నిరంతరం ఉండేలా ప్రణాళికను రూపొందించుకుని, దానిని నిక్కచ్చిగా అమలు చేయాలని అన్నారు.

# ఢిల్లీ పేలుడు వెనుక ఆరుగురు డాక్టర్లు..



**- ఈ ఘటనలోనూ హైదరాబాదీ లింకు!**
**-ఢిల్లీ ఎర్రకోట వద్ద బాంబు పేలుడు**
**-వెలుగులోకి వచ్చిన వైట్-కాలర్ ఉగ్రవాద ముఠా**
**-నిందితుల్లో ఆరుగురు డాక్టర్లు, ఇద్దరు మత గురువులు**
**-వివిధ రాష్ట్రాల్లో 2,900 కిలోల పేలుడు పదార్థాలు స్వాధీనం**
**-కేసును దర్యాప్తు చేస్తున్న జాతీయ దర్యాప్తు సంస్థ -**
**గణతంత్ర దినోత్సవం నాడే దాడికి మొదట ప్లాన్**

దేశ రాజధాని ఢిల్లీలోని చారిత్రాత్మక ఎర్రకోట సమీపంలో జరిగిన అత్యంత తీవ్రత కలిగిన బాంబు పేలుడు దేశవ్యాప్తంగా తీవ్ర కలకలం సృష్టించింది. ఈ దాడి వెనుక డాక్టర్లు, మత గురువులు, ఇతర నిపుణులతో కూడిన ఒక 'వైట్-కాలర్ ఉగ్రవాద ముఠా' ఉన్నట్లు దర్యాప్తులో తేలడం సంచలనంగా మారింది. జైష్-ఇ-మొహమ్మద్ , అన్సార్ ఘజ్వత్-ఉల్-హింద్ (%ూా+బఎ%) వంటి నిషేధిత ఉగ్రవాద సంస్థలతో ఈ ముఠాకు సంబంధాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. కాగా, ఈ పేలుడు వెనుక ఉన్న డాక్టర్లలో ఒకరు హైదరాబాద్ కు చెందిన

మిగతా 2లో

# డీజీపీకి కేటీఆర్ క్షమాపణ చెప్పాలి: పోలీసు అధికారుల సంఘం డిమాండ్




దిన పత్రిక
తొలి సమయం



# వైభోగం... కమనీయం... బ్రహ్మోత్సవం

- ఆధ్యాత్మిక సువాసనతో పరిమళించిన రెడ్యాల పంచమోత్సవం..
- అత్యంత అద్భుతంగా 3 వ రోజు జరిగిన లోక కల్యాణంకై సుదర్శన యాగం..
- రాష్ట్ర సంవిధాన్ కమిటీ సభ్యులు, మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన వేడుకలు..





తొలి సమయం, మహబూబాబాద్ నవంబర్ 12:రెడ్యాల గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి పంచమ వార్షికోత్సవం భక్తి శ్రద్ధలతో ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నారు.రాష్ట్ర సంవిధాన్ కమిటీ సభ్యులు,మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి – బిందు రెడ్డి దంపతులు, వీరి కుమార్తె సహస్ర రెడ్డి ఆధ్వర్యంలో రెడ్యాల గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంతో రెడ్యాల గ్రామం సత్యాన్వేషణ, ఆధ్యాత్మికత, భక్తి పంథాలను మేళవిస్తూ అద్భుతమైన దివ్యోత్సవానికి వేదిక అయింది. శ్రీ సీతారామచంద్ర స్వామి వారి పంచమ వార్షికోత్సవం వైభవంగా, కన్నుల పండువగా కొనసాగుతోంది. ఉదయం సుప్రభాత సేవతో ప్రారంభమై, మంగళహారతలు, వేదపారాయణాలు, హెూమాలు, సీతారామ కళ్యాణ మహెూత్సవం వంటి దివ్య కార్యక్రమాలు అర్చకులు శ్రీమాన్ కిదాంబి నరసింహ దేశికన్ స్వామి బృందం నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకొని తన్మయత్వంతో నిండిపోయారు. ఆలయ ప్రాంగణం పుష్పాలంకరణలతో ముత్యాల మంటపంలా మెరిసిపోయింది.ఈ కార్యక్రమంలో మా అసోసియేషన్ అధ్యక్షుడు, లయన్ బొడ్డుపల్లి ఉపేంద్రం,పాల బిందెల మల్లయ్య, తీగల రాజేందర్, నర్సింగం శ్రీనివాస్, సత్తిరెడ్డి,నూకల వెంకటయ్య,బిక్షం,సూరయ్య,రమేష్,ప్రకాష్,భారతమ్మ ,సందీప్, హైమా ,విజయ, రేణుక,సరిత, తదితరులు పాల్గొన్నారు.

## ‘దిల్లీ పేలుడు కిరాతక ఉగ్ర ఘాతుకం’

## విచారణను వేగవంతంగా చేపట్టాలి కేంద్ర కేబినెట్ ఆదేశం

అత్యున్నత దర్యాప్తు సంస్థలు రంగంలోకి దిగాయని అంతకుముందు పేర్కొన్నారు. పేలుడు వెనుక ఉన్న కారణాలు తెలుసుకోవడానికి లోతుగా దర్యాప్తు చేస్తున్నాయని చెప్పారు. ఈ క్రమంలోనే కేంద్ర హెూంశాఖ ఈ పేలుడు కేసును జాతీయ దర్యాప్తు సంస్థ (నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ)కు అప్పగించినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి.ు %కాగా అమిత్ షా నిర్వహించిన సమావేశాల్లో కేంద్ర హెూంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్, జాతీయ దర్యాప్తు సంస్థ డైరెక్టర్ జనరల్ సదానంద్ వసంత్, ఇంటెలిజెన్స్ బ్యూరో డైరెక్టర్ తపన్ కుమార్, దిల్లీ పోలీస్ కమిషనర్ సతీశ్ గోల్చా పాల్గొన్నారు. అయితే ఈ భేటీలో జమ్మూకశ్మీర్ డీజీపీ నళిన్ ప్రభాత్ వర్చువల్‌గా

## డిసెంబర్ 6న భారీ ఉగ్రదాడికి ఉమర్ ప్లాన్

తెలియజేశాడు. ఇంటర్నెట్‌లో అందుబాటులో ఉన్న ఓపెన్ సోర్స్ నుంచి దాని నిర్మాణం, పేలుడు సర్క్యూట్ గురించి పాఠాలు నేర్చుకున్నాడు. తరువాత అతను కారు పేలుడు కోసం ఇంప్రూవైజ్డ్ ఎక్స్‌ప్లోజివ్ డివైస్ (వీబీఐఈడీ)ని అసెంబుల్ చేశాడు” అని దర్యాప్తు అధికారులు తెలిపారు.మరోవైపు ఉమర్ నబీకి చెందినదిగా అనుమానిస్తున్న రెడ్ కలర్ ఎకోస్పోర్ట్ %ఖా10జఖ% 0458 కారును ఫరీదాబాద్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇది హరియాణాలోని ఖండవాలి గ్రామం సమీపంలోని పార్క్ చేయబడి ఉన్నట్లు వారు తెలిపారు.

ఫరీదాబాద్ కార్ డీలర్ అరెస్ట్

దిల్లీ పేలుడు కేసుకు సంబంధించి, స్పెషల్ సెల్ ఫరీదాబాద్‌కు చెందిన కార్ డీలర్ అమిత్‌ను అదుపులోకి తీసుకుంది. ఎర్రకోట సమీపంలో పేలుడుకు ఉపయోగించిన హ్యుందాయ్ ఐ20 అమ్మకానికి ఇతనే సహకరించాడని సమాచారం. మరోవైపు కారు అమ్మకం, దాని ట్రాన్స్‌ఫర్‌కు సహకరించిన మధ్యవర్తులను గుర్తించేందుకు స్పెషల్ సెల్ డీలర్‌షిప్ రికార్డులు, లావాదేవీల లాగ్ లు, సీసీటీవీ ఫుటేజ్‌లను కూడా పరిశీలిస్తోంది.

పార్లమెంట్‌లో చర్చకు నిరాకరణ

బుధవారం జరిగిన పార్లమెంటర్ స్టాండింగ్ కమిటీలో దిల్లీ పేలుడు అంశాన్ని విపక్షాలు లేవనెత్తాయి. ఈ అంశంపై పార్లమెంట్‌లో చర్చించాలని కోరాయి. ముఖ్యంగా తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ ఒకరు, నిఘా వైఫల్యంపై ఆందోళన వ్యక్తం చేశారు. అయితే ప్యానెల్ ఛైర్‌పర్సన్ రాధా మోహన్‌దాస్ దీనిపై చర్చించడానికి నిరాకరించారని సంబంధిత వర్గాలు తెలిపాయి.

## కేంద్రం వైఫల్యం వల్లే దిల్లీలో పేలుడు- ఉగ్రమూకలకు భయాన్ని కలిగించేలా దోషులను శిక్షించాలి: ఖర్గే

: కేంద్ర ప్రభుత్వ వైఫల్యం వల్లే దిల్లీలో బాంబు పేలుడు జరిగిందని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. ఉగ్ర మూకలకు భయాన్ని కలిగించేలా, వారికి గట్టి హెచ్చరిక పంపేలా దోషులకు కఠిన శిక్షను విధించాలని ఆయన డిమాండ్ చేశారు. భద్రతా వ్యవహారాలను పర్యవేక్షించే ఇంటెలిజెన్స్ బ్యూరో, సీబీఐ లాంటి అత్యున్నత స్థాయి సంస్థలకు నెలవైన దేశ రాజధానిలో ఇలాంటి ఘటన జరగడం దురదృష్టకరమన్నారు. చాలా భద్రతా విభాగాలు ఉన్నప్పటికీ, దిల్లీలో బాంబు పేలుడును ఆపడంలో కేంద్ర సర్కారు విఫలమైందని ఖర్గే విమర్శించారు. బుధవారం బెంగళూరులో విలేకరులతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.దిల్లీ బాంబు పేలుడు ఘటనపై జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) పూర్తి నివేదిక వచ్చే వరకు ఎదురుచూస్తామని, ఆ తర్వాత దీనిపై మాట్లాడుతామని ఖర్గే తెలిపారు. దానిపై నిష్పాక్షిక దర్యాప్తు జరపాలని ప్రభుత్వాన్ని కోరామన్నారు. ఈ బ్లాస్ట్‌తో లింకులున్న ఏ ఒక్కరినీ వదలొద్దని పేర్కొన్నారు. డిసెంబరు 1 నుంచి జరగనున్న పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో ఈ అంశంపై చర్చకు డిమాండ్ చేస్తామన్నారు. హరియాణాలో కాంగ్రెస్ గెలుస్తుందని వచ్చిన ఎగ్జిట్ పోల్స్ నిజం కానప్పుడు, బిహార్‌లో ఎన్‌డీఏ గెలుస్తుందని వచ్చిన ఎగ్జిట్ పోల్స్ ఎలా నిజమవుతాయని కాంగ్రెస్ చీఫ్ ప్రశ్నించారు. నవంబరు 14 వరకు వేచిచూస్తే అసలు ఫలితం ఏమిటో అందరికీ తెలిసిపోతుందన్నారు.

హెూంమంత్రి అమిత్‌షా రాజీనామా చేయాలి : కేసీ వేణుగోపాల్

దిల్లీ బాంబు పేలుడుకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర హెూంమంత్రి అమిత్‌షా రాజీనామా చేయాలని కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్ డిమాండ్ చేశారు. విపక్ష పార్టీలన్నీ ఇదే విషయాన్ని చెబుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ పేలుడు భద్రతా వైఫల్యం వల్లే జరిగిందనే విషయం స్పష్టంగా తెలుస్తోందన్నారు. దేశంలో ఉగ్రదాడులేం జరగడం లేదని గత పార్లమెంటు సెషన్‌లో అమిత్‌షా చెప్పిన మాటలను కేసీ వేణుగోపాల్ తప్పుపట్టారు. ఏకంగా దేశ రాజధానిలో బాంబు పేలుడు జరగడం దురదృష్టకరమన్నారు. భద్రత, రక్షణ విషయాల్లో జరిగిన వైఫల్యం వల్లే ఈ బ్లాస్ట్ జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ బాంబు పేలుడు వెనుక దాగిన అసలు కారణాన్ని తెలుసుకోవాలని దేశ ప్రజలు కోరుకుంటున్నారని, దీనిపై సమగ్ర దర్యాప్తు చేయించాలని వేణుగోపాల్ కోరారు. ఇలాంటి ఘటనలు జరిగితే హెూంమంత్రిగా ఉన్నవారు నైతిక బాధ్యత వహించాలన్నారు.

దిల్లీ పేలుడు జరిగినప్పుడు రాహుల్ ఎక్కడున్నారు ? : బీజేపీ

దిల్లీలో బాంబు పేలుడు జరిగిన సమయంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎక్కడ ఉన్నారని బిహార్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు దిలీప్ జైస్వాల్ ప్రశ్నించారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా రాహుల్ స్వేచ్ఛగా మాట్లాడలేకపోతున్నారని విమర్శించారు. బాంబు పేలుడు జరిగిన టైంలో ప్రియాంకాగాంధీ సహా రాహుల్ గాంధీ భారత్ అవతల ఉన్నారని తనకు తెలిసిందన్నారు. ఓట్ల కోసం అందరితో కలిసి వచ్చే రాహుల్ గాంధీ, దేశంపై ఉగ్రదాడి జరిగే టైంలో మాత్రం మాయమైపోతుంటారని ఆయన పేర్కొన్నారు. దేశ భద్రతకు హాని కలిగించేందుకు యత్నిస్తున్న వారితో రాహుల్ గాంధీకి ఏవైనా లింకులు ఉన్నాయా అని దిలీప్ జైస్వాల్ ప్రశ్నించారు. “దేశాన్ని నాశనం చేయాలని కోరుకునే వాళ్లతో రాహుల్‌కు ఏవైనా సంబంధాలు ఉన్నాయా ? ఆయన ఉంటే దేశం పక్షాన ఉండాలి, లేదంటే దేశానికి వ్యతిరేకంగా ఉండాలి” అంటూ ఆయన వివాదాస్పద కామెంట్స్ చేశారు. బిహార్‌లో మళ్లీ జంగిల్ రాజ్ రాదనే విషయం ఎగ్జిట్ పోల్స్ ఫలితాలతో తేలిపోయిందన్నారు. ఎన్‌డీఏ వెంటే బిహార్ ప్రజలు ఉన్నారని ఆయన పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ వైఫల్యం వల్లే దిల్లీలో బాంబు పేలుడు జరిగిందని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. ఉగ్ర మూకలకు భయాన్ని కలిగించేలా, వారికి గట్టి హెచ్చరిక పంపేలా దోషులకు కఠిన శిక్షను విధించాలని ఆయన డిమాండ్ చేశారు. భద్రతా వ్యవహారాలను పర్యవేక్షించే ఇంటెలిజెన్స్ బ్యూరో, సీబీఐ లాంటి అత్యున్నత స్థాయి సంస్థలకు నెలవైన దేశ రాజధానిలో ఇలాంటి ఘటన జరగడం దురదృష్టకరమన్నారు. చాలా భద్రతా విభాగాలు ఉన్నప్పటికీ, దిల్లీలో బాంబు పేలుడును ఆపడంలో కేంద్ర సర్కారు విఫలమైందని ఖర్గే విమర్శించారు. బుధవారం బెంగళూరులో విలేకరులతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

దిల్లీ బాంబు పేలుడు ఘటనపై జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) పూర్తి నివేదిక వచ్చే వరకు ఎదురుచూస్తామని, ఆ తర్వాత దీనిపై మాట్లాడుతామని ఖర్గే తెలిపారు. దానిపై నిష్పాక్షిక దర్యాప్తు జరపాలని ప్రభుత్వాన్ని కోరామన్నారు. ఈ బ్లాస్ట్‌తో లింకులున్న ఏ ఒక్కరినీ వదలొద్దని పేర్కొన్నారు. డిసెంబరు 1 నుంచి జరగనున్న పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో ఈ అంశంపై చర్చకు డిమాండ్ చేస్తామన్నారు. హరియాణాలో కాంగ్రెస్ గెలుస్తుందని వచ్చిన ఎగ్జిట్ పోల్స్ నిజం కానప్పుడు, బిహార్‌లో ఎన్‌డీఏ గెలుస్తుందని వచ్చిన ఎగ్జిట్ పోల్స్ ఎలా నిజమవుతాయని కాంగ్రెస్ చీఫ్ ప్రశ్నించారు. నవంబరు 14 వరకు వేచిచూస్తే అసలు ఫలితం ఏమిటో అందరికీ తెలిసిపోతుందన్నారు.

హెూంమంత్రి అమిత్‌షా రాజీనామా చేయాలి : కేసీ వేణుగోపాల్

దిల్లీ బాంబు పేలుడుకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర హెూంమంత్రి అమిత్‌షా రాజీనామా చేయాలని కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్ డిమాండ్ చేశారు. విపక్ష పార్టీలన్నీ ఇదే విషయాన్ని చెబుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ పేలుడు భద్రతా వైఫల్యం వల్లే జరిగిందనే విషయం స్పష్టంగా తెలుస్తోందన్నారు. దేశంలో ఉగ్రదాడులేం జరగడం లేదని గత పార్లమెంటు సెషన్‌లో అమిత్‌షా చెప్పిన మాటలను కేసీ వేణుగోపాల్ తప్పుపట్టారు. ఏకంగా దేశ రాజధానిలో బాంబు పేలుడు జరగడం దురదృష్టకరమన్నారు. భద్రత, రక్షణ విషయాల్లో జరిగిన వైఫల్యం వల్లే ఈ బ్లాస్ట్ జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ బాంబు పేలుడు వెనుక దాగిన అసలు కారణాన్ని తెలుసుకోవాలని దేశ ప్రజలు కోరుకుంటున్నారని, దీనిపై సమగ్ర దర్యాప్తు చేయించాలని వేణుగోపాల్ కోరారు. ఇలాంటి ఘటనలు జరిగితే హెూంమంత్రిగా ఉన్నవారు నైతిక బాధ్యత వహించాలన్నారు.

దిల్లీలో బాంబు పేలుడు జరిగిన సమయంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎక్కడ ఉన్నారని బిహార్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు దిలీప్ జైస్వాల్ ప్రశ్నించారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా రాహుల్ స్వేచ్ఛగా మాట్లాడలేకపోతున్నారని విమర్శించారు. బాంబు పేలుడు జరిగిన టైంలో ప్రియాంకాగాంధీ సహా రాహుల్ గాంధీ భారత్ అవతల ఉన్నారని తనకు తెలిసిందన్నారు. ఓట్ల కోసం అందరితో కలిసి వచ్చే రాహుల్ గాంధీ, దేశంపై ఉగ్రదాడి జరిగే టైంలో మాత్రం మాయమైపోతుంటారని ఆయన పేర్కొన్నారు. దేశ భద్రతకు హాని కలిగించేందుకు యత్నిస్తున్న వారితో రాహుల్ గాంధీకి ఏవైనా లింకులు ఉన్నాయా అని దిలీప్ జైస్వాల్ ప్రశ్నించారు.

## డీజీపీకి కేటీఆర్ క్షమాపణ చెప్పాలి: పోలీసు అధికారుల సంఘం డిమాండ్

తెలంగాణ రాష్ట్ర డీజీపీని ఉద్దేశించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను రాష్ట్ర పోలీసు అధికారుల సంఘం ఖండించింది. డీజీపీ శివధర్ రెడ్డిపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు సరికాదని సంఘం పేర్కొంది. గతంలో ఎన్నడూ లేనంత అప్రమత్తతతో పోలీసు వ్యవస్థ పనిచేస్తోందని తెలిపింది. రాష్ట్ర పోలీసు విభాగం చట్టానికి, ప్రజలకు ప్రాధాన్యతనిస్తోందని స్పష్టం చేసింది. పోలీసు శాఖ నిష్పక్షపాతంగా విధులు నిర్వర్తిస్తోందని సంఘం పేర్కొంది.

కేటీఆర్ ప్రస్తావించిన అన్ని ఘటనల్లో చట్ట ప్రకారం, నిష్పక్షపాతంగానే కేసులు నమోదు చేసినట్లు పోలీసు అధికారుల సంఘం తెలిపింది. డీజీపీని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలను కేటీఆర్ ఉపసంహరించుకుని, పత్రికా ముఖంగా క్షమాపణ కోరాలని డిమాండ్ చేసింది. సంస్కారయుతంగా, సభ్యతతో ప్రశ్నించాలని గుర్తు చేస్తున్నట్లు పేర్కొంది.పోలీసు శాఖకు పింక్, రెడ్ బుక్ అంటూ ఏమీ లేవని, తమకు ఉన్నదల్లా పోలీసు బుక్ మాత్రమేనని, చట్ట ప్రకారం నడుచుకోవడమే తమ విధి అని డీజీపీ శివధర్ రెడ్డి ఇటీవల అన్నారు. డీజీపీ చేసిన వ్యాఖ్యలను విమర్శిస్తూ, కేటీఆర్ ఉపయోగించిన భాషపై రాష్ట్ర పోలీసు అధికారుల సంఘం అభ్యంతరం వ్యక్తం చేసింది.

## ఢిల్లీ పేలుడు వెనుక ఆరుగురు డాక్టర్లు..

వారు కావడం గమనార్హం. గతంలోనూ అనేక ఉగ్రదాడులకు హైదరాబాదీ లింకులు బట్టబయలయ్యాయి.జమ్మూ కాశ్మీర్, హర్యానా, ఉత్తరప్రదేశ్ పోలీసులు కేంద్ర ఏజెన్సీలతో కలిసి సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించి ఈ నెట్‌వర్క్‌ను ఛేదించారు. ఈ కేసులో భాగంగా ఏడుగురిని అరెస్టు చేశారు. వీరిలో హర్యానాలోని ఫరీదాబాద్‌లో ఉన్న అల్-ఫలాహ్ యూనివర్సిటీకి చెందిన వైద్యులు కూడా ఉన్నారు. వివిధ రాష్ట్రాల్లో జరిపిన సోదాల్లో 2,900 కిలోలకు పైగా పేలుడు పదార్థాలు, తుపాకులు, ఇతర ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. కేసు తీవ్రత దృష్ట్యా జాతీయ దర్యాప్తు సంస్థ (%చీఎూ%) దర్యాప్తును చేపట్టింది.

ఈ ముఠా సభ్యులు ఎన్‌క్రిప్టెడ్ ఛానెళ్ల ద్వారా ఒకరితో ఒకరు సంప్రదింపులు జరిపినట్లు, పేలుడు పదార్థాలను రహస్యంగా రవాణా చేసినట్లు తేలింది. అల్-ఫలాహ్ యూనివర్సిటీలో 52 మంది విద్యార్థులు, సిబ్బందిని ప్రశ్నించిన తర్వాత కీలక సమాచారం లభించింది. ఈ కుట్ర వెనుక పాకిస్థాన్ హస్తం ఉన్నట్లు నిందితుల ఫోన్లలో లభించిన నంబర్ల ద్వారా అధికారులు అనుమానిస్తున్నారు.

పేలుడు ఘటన వివరాలు

ఎర్రకోట వద్ద జరిగిన పేలుడుకు అమ్మోనియం నైట్రేట్ ఉపయోగించినట్లు ఫోరెన్సిక్ సైన్స్ లేబొరేటరీ (%ఛీూ%) నివేదికలో వెల్లడైంది. డాక్టర్ ఉమర్ ఉన్ నబీ అనే వ్యక్తి ఐ20 కారును నడుపుతూ ఈ దాడికి పాల్పడినట్లు, పేలుడు సమయంలో అతను కారులోనే ఉన్నట్లు పోలీసులు నిర్ధారించారు. ఈ ఘటన అనంతరం ఢిల్లీలో భద్రతను కట్టుదిట్టం చేశారు.

ఈ కేసులోని ఆరుగురు డాక్టర్ల వివరాలు

1. డాక్టర్ ముజమ్మిల్ గనై (35, పుల్వామా): ఈ కేసులో కీలక నిందితుడు. అల్-ఫలాహ్ యూనివర్సిటీలో డాక్టర్‌గా, ఎంబీబీఎస్ విద్యార్థులకు అధ్యాపకుడిగా పనిచేస్తున్నాడు. ఇతని అద్దె ఇంటి నుంచి 358 కిలోల అమ్మోనియం నైట్రేట్, క్రింకోవ్ అసాల్ట్ రైఫిల్, 91 తూటాలు, పిస్టల్, రిమోట్ కంట్రోల్స్ స్వాధీనం చేసుకున్నారు. జనవరి 26నే దాడి చేయాలని ప్లాన్ చేసి, రెక్కీ కూడా నిర్వహించాడు.
2. డాక్టర్ అదీల్ అహ్మద్ రాథర్ (కుల్గాం): ముజమ్మిల్, ఉమర్‌లకు అత్యంత సన్నిహితుడు. ఇతడిని ఉత్తరప్రదేశ్‌లోని సహరన్‌పూర్‌లో అరెస్టు చేశారు. శ్రీనగర్ జీఎంసీలోని తన లాకర్ నుంచి ఏకే-47 రైఫిల్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పేలుడు పదార్థాలను రవాణా చేయడంలో, దాచిపెట్టడంలో ఇతనిది కీలక పాత్ర.
3. డాక్టర్ ఉమర్ ఉన్ నబీ (పుల్వామా): పేలుడుకు ఉపయోగించిన ఐ20 కారును నడిపింది ఇతనే. దాడిని ప్రత్యక్షంగా అమలు చేశాడు. ముజమ్మిల్, అదీల్‌తో కలిసి లాజిస్టిక్స్ సమన్వయం చేశాడు.
4. డాక్టర్ షాహీన్ సయీద్ (లక్నో): ముజమ్మిల్‌కు సన్నిహితురాలు. ఫరీదాబాద్‌లోని కారు నుంచి అసాల్ట్ రైఫిల్‌ను శ్రీనగర్‌కు తరలించింది. కమ్యూనికేషన్, రసాయనాల సేకరణలో పాలుపంచుకుంది.
5. డాక్టర్ అహ్మద్ మొహియుద్దీన్ సయ్యద్ (హైదరాబాద్): చైనాలో ఎంబీబీఎస్ పూర్తి చేశాడు. రాజేంద్రనగర్‌లో షవర్మా వ్యాపారం చేస్తున్నాడు. ఇతడిని గుజరాత్ ఏటీఎస్ నవంబర్ 8న అరెస్టు చేసింది. టెలిగ్రామ్ ద్వారా ఉగ్రవాదం వైపు ఆకర్షితుడయ్యాడు. రెండు గ్లాక్ పిస్టల్స్, ఒక బెరెట్టా, 4 కిలోల రిసిన్ విషం తయారీకి వాడే పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు.
6. డాక్టర్ సజాద్ మాలిక్ (పుల్వామా): ఉమర్‌కు స్నేహితుడు. ఈ కేసులో ఇతడి పాత్రపై ఆరా తీసేందుకు పోలీసులు కస్టడీలోకి తీసుకుని విచారిస్తున్నారు.

ఇతర నిందితులు

షోపియాన్‌కు చెందిన ఇమామ్ ఇర్ఫాన్ అహ్మద్ యువ డాక్టర్లను ఉగ్రవాదం వైపు మళ్లించగా, మేవాత్‌కు చెందిన మౌల్వీ హాఫీజ్ మహ్మద్ ఇష్టియాక్ తన ఇంటిలో 2,500 కిలోల పేలుడు పదార్థాలను దాచినట్లు అధికారులు గుర్తించారు. విద్యావంతులను లక్ష్యంగా చేసుకుని, విద్యా సంస్థలను రిక్రూట్‌మెంట్ కేంద్రాలుగా మార్చుకుని ఈ ముఠా దేశ భద్రతకు పెను ముప్పుగా పరిణమించింది. ప్రస్తుతం దర్యాప్తు కొనసాగుతోందని, మరిన్ని అరెస్టులు జరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

## అలర్ట్- దిల్లీ, ముంబయి ఎయిర్‌పోర్టులకు బాంబు బెదిరింపులు- పలు విమానాలకు కూడా సందేశాలు

: దేశవ్యాప్తంగా కొన్ని ఇండిగో, ఎయిర్ ఇండియా విమానాలకు బాంబు బెదిరింపులు వచ్చాయి. బుధవారం గురుగ్రామ్‌లోని ఇండిగో ప్రధాన కార్యాలయానికి గుర్తుతెలియని వ్యక్తులు బాంబు బెదిరింపు మెయిల్స్ పంపించారు. అందులో దిల్లీ, కోల్‌కతా, తిరువనంతపురం నుంచి నడుస్తున్న పలు ఇండిగో విమానాల్లో బాంబులు అమర్చినట్లు పేర్కొన్నారు. దీనితో అప్రమత్తమైన ఎయిర్‌లైన్స్ అధికారులు ఆయా విమానాశ్రయాల అధికారులను అలర్ట్ చేశారు.

మొదట కోల్‌కతా నుంచి ముంబయికి వెళ్లనున్న ఇండిగో విమానంలో బాంబు పెట్టినట్లు బెదిరింపులు వచ్చాయి. దీంతో అందులోని 186 మంది ప్రయాణికులను కిందకు దించేసి, విమానాన్ని ఐసోలేషన్ బేకు తరలించినట్లు అధికారులు పేర్కొన్నారు. అంతేకాదు దిల్లీ, తిరువనంతపురం విమానాశ్రయాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. బాంబు స్క్వాడ్ బృందాలతో ఇండిగో విమానాల్లో క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు.

మరోవైపు దేశరాజధాని దిల్లీలో పేలుడు సంభవించడంతో దిల్లీ విమానాశ్రయంలో భారీ భద్రతను ఏర్పాటు చేసినట్లు ఎయిర్‌పోర్టు అధికారులు పేర్కొన్నారు. బెదిరింపు మెయిళ్లు పంపిన దుండగులను గుర్తించడానికి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

హైదరాబాద్ విమానాశ్రయానికి కూడా

దేశంలో దిల్లీ, ముంబయి సహా ఐదు విమానాశ్రయాలకు బాంబు బెదిరింపులు వచ్చాయని ఇండిగో బుధవారం తెలిపింది. దిల్లీ, ముంబయి సహా హైదరాబాద్, చెన్నై, తిరువనంతపురం అనే ఐదు విమానాశ్రయాలపై 24 గంటల్లోగా దాడి చేస్తామని ఇండిగో ఎయిర్‌లైన్‌కు సందేశం వచ్చినట్లు పేర్కొంది. దీనితో దిల్లీ విమానాశ్రయంలో బాంబు బెదిరింపు అంచనా కమిటీ (బీటీఏసీ) సమావేశమైంది. భద్రతను కట్టుదిట్టం చేయాలని స్పష్టం చేసింది.

ఎయిర్ ఇండియా ఫ్లైట్‌కు కూడా

ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ ముంబయి-వారణాసి విమానానికి కూడా ఈ రోజు బాంబు బెదిరింపులు వచ్చాయి. అయితే అది సురక్షితంగా వారణాసిలో ల్యాండ్ అయ్యిందని ఎయిర్‌లైన్స్ పేర్కొంది.

“ముంబయి నుంచి వారణాసికి 170 మందికి పైగా ప్రయాణికులతో వెళ్తున్న ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ విమానానికి బుధవారం బాంబు బెదిరింపులు వచ్చాయి. దీనితో ప్రోటోకాల్ ప్రకారం, బీటీఏసీని వెంటనే అప్రమత్తం చేశాం. అవసరమైన అన్ని భద్రతా చర్యలు తీసుకున్నాం. చివరికి విమానం సురక్షితంగా ల్యాండ్ అయ్యింది. అందులోని ప్రయాణికులు అందరూ సురక్షితంగా విమానం నుంచి దిగారు” అని ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ ప్రతినిధి తెలిపారు.

భద్రత కట్టుదిట్టం

సోమవారం దేశరాజధాని దిల్లీలో కారు పేలుడు జరిగిన నేపథ్యంలో దేశంలోని అన్ని విమానాశ్రయాల్లో అన్ని విమానాలకు తప్పనిసరి సెకండరీ లాడర్ పాయింట్ చెకింగ్ చేస్తున్నారు. అలాగే ఎయిర్‌పోర్టుల వద్ద అన్ని భద్రతా చర్యలు చేపడుతున్నారు. “దిల్లీలో ఇటీవల జరిగిన పేలుడు, తదనంతర పరిణామాలను దృష్టిలో ఉంచుని విమానాశ్రయాలు, ఎయిర్‌స్ట్రిప్‌లు, ఎయిర్‌ఫీల్డులు, వైమానిక దళ స్టేషన్లు, హెలిప్యాడ్లు, ఫ్లయింగ్ స్కూల్‌లు, ఏవియేషన్ శిక్షణా సంస్థలు మొదలైన అన్ని పౌర విమానాయాన సంస్థల వద్ద భద్రతా చర్యలు పెంచడం అవసరం” అని బీసీఏఎస్ నవంబర్ 10నే సూచించింది.నవంబర్ 10న దిల్లీ పేలుడు ఘటనలో 12 మంది మరణించగా, అనేక మంది క్షతగాత్రులు అయిన విషయం తెలిసిందే. ఈ కేసును కేంద్ర ప్రభుత్వం ఎన్ఐఏకు అప్పగించింది. ప్రస్తుతం దర్యాప్తు ముమ్మరంగా సాగుతోంది. ముష్కరులు డిసెంబర్ 6న భారీ ఉగ్రదాడికి ప్లాన్ చేసినట్లు మన ఇంటెలిజెన్స్ వర్గాలు గుర్తించాయి. భారతదేశానికే చెందిన వైట్ కారల్ టెర్రరిస్టులు (వైద్యులు) ఈ ఉగ్రకుట్రలో భాగం కావడం గమనార్హం.

## మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ పార్టీ వేముల వెంకన్న కుటుంబానికి పరామర్శ టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి



తొలి సమయం పెద్ద వంగర నవంబర్ 12పెద్దవంగర మండలం ఉప్పరిగూడెం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు వేముల వెంకన్న ఇటీవల మృతిచెందిన సందర్భంగా, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె, వెంకన్న పార్టీకి చేసిన సేవలను స్మరించుకుని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం నింపుతూ, పార్టీ తరఫున పూర్తి మద్దతు ఉంటుందని భరోసా ఇచ్చారు..

## దొంగతనం కేసులో ముగ్గురికి రిమాండ్



తొలి సమయం తొర్రూరు, నవంబర్ 12తొర్రూరు మండలంలో జరిగిన దొంగతనం కేసులో ముగ్గురిని అరెస్ట్ చేసి రిమాండ్ తరలించడం జరిగింది.డీటెయిల్స్: తొర్రూరు పట్టణంలోని అంబేద్కర్ నగర్‌కు చెందిన శివార్ల ఎల్లమ్మ ఇంట్లో అక్టోబర్ 16న ఎల్లమ్మ కుటుంబ సభ్యులు వరంగల్‌కు బంధువులను ట్రైన్ ఎక్కించడానికి వెళ్లిన సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లోకి చొరబడి రూ.1.90 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలను దొంగిలించారు.ఈ ఘటనపై ఎల్లమ్మ ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా ముగ్గురు అనుమానిత వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించాగా, విచారణలో వారు చేసిన దొంగతనాలను అంగీకరించగా, వెండి వస్తువులు మరియు జఢ్చర్ల, పర్వతగిరి ప్రాంతాల్లో చోరీ చేసిన రాగి, ఇత్తడి వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.అరెస్ట్ అయినవారు పొన్నాల శివశంకర్ (సత్యనారాయణపురం, పాల్వంచ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా), తన్నీరు శివ (స్వరూప్ నగర్, ఉప్పల్, హైదరాబాద్), పొన్నాల రేణుక (సత్యనారాయణపురం, పాల్వంచ) అని పోలీసులు తెలిపారు.ముగ్గురినీ కోర్టులో హాజరుపరిచి ఖమ్మం జిల్లా జైలుకు రిమాండ్ కు తరలించడం జరిగింది.ఎస్సై గొల్లమూడి ఉపేందర్ తొర్రూరు

## ఇల్లందు టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎండి అబ్దుల్ జబ్బార్ కు ఘనంగా ఆత్మీయ సన్మానం



తొలి సమయం, ఇల్లందునవంబర్, 12.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఇల్లందు పట్టణం, బాలాజీ ఫంక్షన్ హాల్ నందు, నూతనంగా బి ఆర్ ఎస్ ఇల్లందు పట్టణ అధ్యక్షులుగా ఎన్నిక కాబడిన జబ్బర్ కు ఇల్లందు బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా శాలువాలతో, పూలమాలతో,ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు,

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకులు మాట్లాడుతూ. బి.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె టి ఆర్ సూచనల మేరకు, జిల్లా అధ్యక్షులు రేగ కాంతారావు నిర్ణయం మేరకు, బి ఆర్ ఎస్ పార్టీ ఇల్లందు పట్టణ అధ్యక్షుడిగా నియమితులైన మహమ్మద్ అబ్దుల్ జబ్బర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. బి ఆర్ ఎస్ పార్టీలోని అందర్నీ కలుపుకొని ముందుకు సాగుతూ, పార్టీ మనుగడకు తోడ్పడాలని, రానున్న స్థానిక ఎలక్షన్లలో విజయం సాధించుటకు నిరంతరం కృషి చేయాలని అన్నారు.ఇల్లందు పట్టణ అధ్యక్షులుగా నియమితులైన జబ్బర్ మాట్లాడుతూ.తనపై నమ్మకంతో తనకు పట్టణ అధ్యక్ష పదవి ఇచ్చిన పార్టీ పెద్దలకు, తనకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించిన పార్టీ ముఖ్య నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు , ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.. తనను నమ్మి ఇచ్చిన అధ్యక్ష పదవికి అన్ని విధాలుగా న్యాయం చేస్తూ, పార్టీలో ప్రతి ఒక్కరిని కలుపుకొని ముందుకు సాగుతూ, పార్టీ అభివృద్ధికి కృషి చేస్తారని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయాల సంస్థల చైర్మన్ దిండిగల రాజేందర్, రంగనాథ్, వసంత్, మంగీలాల్, మైనార్టీ మత పెద్దలు, బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...

## కొమరారం లో ఘనంగా తెలంగాణ ప్రజాఫ్రంట్ నాయకుడు, అమరుడు , రడం శ్రీనివాస్ స్థూపవిష్కరణ.



తొలి సమయం, ఇల్లందునవంబర్, 12.ఇల్లందు మండలం, కొమరారం గ్రామం లో తెలంగాణ ప్రజాఫ్రంట్ రాష్ట్ర నాయకుడు,అమరుడు, రడం శ్రీనివాస్ స్థూపవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. గత సంవత్సర%శీ% అనారోగ్యం బాధపడుతూ రడం శ్రీనివాస్ మరణించిన సంగతి ప్రజలకు తెలిసిందే. అయన జ్ఞాపకార్థం రడం శ్రీనివాస్ కుటుంబ సభ్యులు సొంత ఖర్చుల తో గ్రామం లో స్థూపం నిర్మాణం చేపట్టడం జరిగింది. ఈ స్థూపం ఈ రోజు కొమరారం గ్రామం లో ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. రడం శ్రీనివాస్ కూతుర్లు ఝాన్సీ కావ్య స్తుపాన్ని ఆవిష్కరణ చేసారు. ఈ కార్యక్రమం లో కుటుంబ సభ్యులు, బంధు, మిత్రులు, శ్రేయోభిలాషులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు టీషర్ట్స్ , పరీక్ష సామాగ్రి , టై, బెల్ట్ పంపిణీ

### విద్యాశాఖధికారి ఎమ్.శ్రీదేవి చేతుల మీదుగా పంపిణీ




తొలి సమయం దంతాలపల్లి నవంబర్ 12దంతాలపల్లి మండల లోని పలు పాఠశాలలను మండల విద్యాశాఖ అధికారి ఎమ్. శ్రీదేవి మేడం సందర్శించడం జరిగింది. ఉపాధ్యాయులకు విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పెంపొందించుటకు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్శనలో భాగంగా దాట్ల ప్రాథమిక పాఠశాలలో చింతల మానస సురేష్ గారి ఆర్థిక సహకారంతో మండల విద్యాశాఖ అధికారి ఎం శ్రీదేవి చేతుల మీదుగా విద్యార్థులకు టీ షర్ట్స్, పరీక్ష సామాగ్రి, టై బెల్ట్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీదేవి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల కోసం దాతలు ముందుకు వచ్చి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలన్నారు. విద్యార్థులు బాగా చదువుకుని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ కే పాషా మాట్లాడుతూ మా పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు చింతల సురేష్ విద్యార్థులకు టీ షర్ట్స్, పరీక్ష సామాగ్రి, టై,బెల్ట్ అవసరమైన సామాగ్రిని పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీందర్, అనిత, కవిత, ఆపర్ణ రామచంద్రు , తల్లిదండ్రులు ఉమా , వెంకటమ్మ పాల్గొన్నారు

# సిపిఐ(ఎం ఎల్)న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో కొమరారం గ్రామీణ బంద్ సంపూర్ణం

### కొమరారం లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి.



తొలి సమయం, ఇల్లందునవంబర్, 12. ఇల్లందు మండలం కొమరారం గ్రామం లోమొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలనీ డిమాండ్ చేస్తూ న్యూడెమోక్రసీ ఇచ్చిన పిలుపు మేరకు మర్రిగూడెం,పోలారం, పోచారం, కొమరారం, బోయి తండా, మాణిక్యరం,పంచాయతీ లలో గ్రామీణ బంద్ సంపూర్ణ%శీ% గా విజయవంతం అయింది. కొమరారం లో రైతుల తో కలిసి ఆందోళన చేసారు. న్యూడెమోక్రసీ కొమరారం గ్రామ కార్యదర్శి మోతిలాల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో అఖిల భారత రైతుకులి సంఘం ఏఐకేఎంఎస్ మండల కార్యదర్శి మూడు మాలు మాట్లాడుతూ నేల రోజుల నుండి న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో కొమరారం లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలనీ ఉద్యమం చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని,రైతుల బాధలని అర్థం చేసుకోవడం లేదని, రైతులని ఇల్లందు కు సరకు తీసుకొని రావాలని చెప్పడం ఆర్థికంగా భారంగా మారింది అని, కొమరారం లో సీసీఐ ఏర్పాటు చేయాలనీ, లేకుంటే ప్రభుత్వం పైన ఉద్యమం చేస్తామని, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అనవసరమైన, అర్థ రహితంగా ఆరోపణలు చేయడం మానుకోవాలని, ప్రజల కోసం నిత్యం పోరాడుతున్న మా పై ఆరోపణలు చేయడం అంటే సూర్యుడు పైన ఉమ్మివేయడమే అని, ఇక నైనా ఆరోపణలు మాని అభివృద్ధి పైన, ఆరు గారంటీ ల అమలు పైన ద్రుష్టి పెట్టాలని చెప్పారు. ఈ కార్యక్రమం లో బోయితండా మాజీ సర్పంచ్ బానోత్ సంతు, పోచారం మాజీ సర్పంచ్ వాంకుడోతూ శ్రీను,మండల నాయకుడు జోగా క్రిష్ణ,పాపన్న, భద్రన్న,కుంజా క్రిష్ణ,నరసయ్య, మల్లెల క్రిష్ణ, భూక్యా లక్ష్మ, పోచారం కార్యదర్శి తుడుం శ్రీను, ఖాని, చిర్ర క్రిష్ణ, జీవన్, హచ్చు, సుధాకర్, బిచ్చు, దేవా, మోహన్,నాలి సుధాకర్, కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సంక్షేమ శాఖలోని పండిట్స్, పి ఈ టి పోస్టులను అప్గ్రేడ్ చేయాలి

### సి ఆర్ టి లను డైలీ వర్కర్లను రెగ్యులర్ చేసి టైమ్ స్కేల్ మంజూరు చేయాలి.

### టి పి టి ఎఫ్.




తొలి సమయం, ఇల్లందునవంబర్, 12.(తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్)టి పి టి ఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఇల్లందు మండల కమిటీ ఆధ్వర్యంలో గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ ఉన్నత మరియు ప్రాథమిక పాఠశాల విద్యార్థులు మరియు ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారానికి తీసుకున్న మూడు దశల పోరాట కార్యక్రమంలో భాగంగా, ఈరోజు మొదటి దశ పోరాటకార్యక్రమంలో ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఉన్నత పాఠశాల బుజ్జాయిగూడెం, గిరిజన సంక్షేమ ఉన్నత పాఠశాల రొంపేడు, ఆశ్రమ పాఠశాల గర్ల్స్ ఇల్లందు,ఏ హెచ్ ఎస్ చెన్నంగుల గడ్డ, ఏ యు పి ఎస్ బాయ్స్ ఇల్లందు నందు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై తీసుకున్న మూడు దశల పోరాట కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు పోరాట కార్యక్రమంలో ఉపాధ్యాయుల సిఆర్టియుల మరియు డైలీ వేజ్ వర్కర్లు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఫ్లెక్సీ కరపత్రాలు ప్లే కార్డులు చేతపట్టుకొని నినాదాలు చేస్తూ నిరసన తెలుపడం జరిగింది.

ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు జి భాగ్య రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 2014 నుండి ఉద్యోగ కల్పన మరిచిపోయారని, ఐటీడీఏయాజమాన్యంలో కూడా పండిట్, పి ఈ టి పోస్టులు లేవని గిరిజన సంక్షేమ శాఖను ఆశ్రమ ఉన్నత పాఠశాల మాత్రమే కొనసాగుతున్నాయని, వెంటనే వాటిని అప్డేట్ చేసి వారికి పదోన్నతులు ఇవ్వాలనీ, గిరిజన సంక్షేమ శాఖలో సి ఆర్ టి లు వెట్టి చాకిరికి గురవుతూ వారి జీవితాన్ని గిరిజన సంక్షేమ శాఖ అంకితం చేసి పనిచేస్తున్నారని వారి సర్వీసును వెంటనే రెగ్యులర్ చేసి మినిమం టైమ్స్ స్కేల్ ఇవ్వాలని 30 సంవత్సరాలుగా డైలీ వేజ్ వర్కర్లు చాలీచాలని వేతనముతో పనిచేస్తున్నప్పటికీ ప్రభుత్వం వారి యొక్క వేతనాన్ని తగ్గించే ప్రయత్నం చేస్తున్నదని. అటువంటి ప్రయత్నాలను విరమించుకొని వారి సర్వీసును రెగ్యులర్ చేసి వారికి మినిమం టైమ్స్ స్కేల్ ఇవ్వాలని విద్యాశాఖలో మాదిరిగా గిరిజన సంక్షేమ శాఖలో బదిలీలు మరియు పదోన్నతులు చేపట్టాలని, కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలకు పార్టనర్ ప్రకారం రెగ్యులర్ పోస్టులు మంజూరు చేయాలని, అన్ని వసతి గృహాలను ఆశ్రమ పాఠశాలలుగా కన్వర్టెడ్ చేసి పదవ తరగతి వరకు ఉన్నతికరించాలని ,అన్ని పాఠశాలకు విద్యార్థుల సంఖ్య ఆధారంగా సెక్షన్ల ఆధారంగా పోస్టులు మంజూరు చేయాలని అన్ని ప్రాథమిక పాఠశాలకు పిఎస్ హెచ్ఎం పోస్టులను మంజూరు చేసి గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయుల ఉద్యోగులు కామన్ సర్వీస్ రూల్స్ రూపొందించి గ్రేడ్ వన్ హెచ్ డబ్ల్యు గా ప్రమోషన్ల అవకాశం కల్పించాలని అన్ని జిల్లాలలో ఒకే విధమైన పరిపాలన పర్యవేక్షణ మరియు అకాడమీకు విధానం అమలు చేయాలని గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాలకు ఆశ్రమ ఉన్నత పాఠశాలకు సర్వీస్ రూల్స్ నియమించాలని. అన్ని ఆశ్రమ పాఠశాలకు ప్రత్యేక హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పోస్టులు మంజూరు చేయాలని, జిల్లా పరిషత్ ప్రభుత్వం పాఠశాలకు అన్ని రకాల గ్రంటులు మంజూరు చేయాలని, సిఆర్టి లకు డైలీ వేజ్ వర్కర్లకు ప్రతి నెల ఒకటో తేదీన జీతాలు చెల్లించాలని డైట్ బిల్లులు ఏ నెల కు ఆనెల విడుదల చేయాలని గురుకులాల మాదిరిగానే తక్షణ అవసరాలకు ఖర్చు చేసుకొనుటకు కొంతను ప్రధానోపాధ్యాయులకు ఇవ్వాలని నాన్ బోర్డర్స్ విద్యార్థులకు యూనిఫామ్స్ నోటు పుస్తకాలు ఇవ్వాలని అన్ని ఆశ్రమ పాఠశాలకు వర్క్ లోడ్ ప్రకారం ప్లే క్లాస్ ఫోర్త్ ఉద్యోగులు మంజూరు చేయాలని ప్రత్యేక ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ నిరసన ప్రదర్శనలో టి పి టి ఎఫ్ మండల అధ్యక్షులు భూక్య వెంకట్ రామ్ , ప్రధాన కార్యదర్శి, ఈ సర్వేశ్వరరావు, ఉపాధ్యక్షురాలు డిబికె పూర్ణిమ,ఇల్లందు మండల బాధ్యులు ఉపాధ్యక్షులు భూక్య రాములు , డి కోటేశ్వరరావు , ఎస్ విజయనిర్మల, బి రాజారత్నం, ఎం వెంకటేశ్వర్లు, కే వెంకటేశ్వర్లు, మచ్చ చంద్రయ్య , బి శివ పాల్గొన్నారు.

# జూలూరుపాడు పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్

### రోడ్డు ప్రమాదాలు మరియు సైబర్ నేరాలపై పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు నిత్యం అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలి.



తొలి సమయం, జూలూరుపాడునవంబర్, 12. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ జూలూరుపాడు పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు.అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు.అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.రోడ్డు ప్రమాదాలు,సైబర్ నేరాలపై నిత్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో లోని ప్రజలకు అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సూచించారు.పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు,సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జూలూరుపాడు సీఐ శ్రీ లక్ష్మీ,ఎస్సై రవి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# నెల్లికుదురు మండలం లో ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలు, కేజీబీవీలను ఆకస్మికంగా తనిఖీ..

### రైతులకు ఇబ్బందుల కలిగితే చర్యలు ఉంటాయి

### చేసిన జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్






తొలి సమయం, మహబూబాబాద్ నవంబర్ 12 బుధవారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, నెల్లికుదురు మండల కేంద్రం, రామన్నగూడెం గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోళ్ల కేంద్రాన్ని ఆయన పరిశీలించారు,

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల నిర్వహణలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం జరిగిందని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం జిల్లాలో (255) కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, సెంటర్స్ లో అన్ని వసతులు సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు,

ప్రస్తుత వాతావరణ పరిస్థితుల ప్రభావం వల్ల రైతులకు ఎలాంటి పంట నష్టం జరగకుండా ముందస్తు సమాచారం అందిస్తూ రైతులను అప్రమత్తం చేయాలన్నారు, కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి వెంట వెంటనే తరలించాలని, రైతుల వివరాలు ఆన్లైన్ లో నమోదు చేసి డబ్బులు త్వరగా రావడం కోసం నివేదికలు పంపాలన్నారు,

కేంద్రాలలో గన్ని సంచులు, తార్పాలిన్లు, మ్యాచ్చర్ మిషన్, ప్యాడీ క్లీనర్స్, వేయింగ్ మిషన్స్, అందుబాటులో ఉంచుకోవాలని, వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు ధాన్యం తరలింపు విషయంలో పూర్తి అవగాహన కల్పించాలని ఎఫ్ క్యూ నాన్స్ ప్రకారం ధాన్యాన్ని తీసుకువచ్చే విధంగా రైతులకు అవగాహన కల్పించాలనీ తద్వారా రైతులకు మంచి గిట్టుబాటు ధర వచ్చి లబ్ధి పొందుతారని సూచించారు,ధాన్యం రవాణా విషయంలో వాహనాలను నిత్యం సిద్దంగా ఉంచుకోవాలని, హమలీలు, అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు,వ్యవసాయ, సహకార, గిరిజన కార్పొరేషన్, డిఆర్డిఏ, ఐకెపి పౌరసరఫరాలు, తహసీల్దారులు పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతూ జిల్లా లక్ష్యం విజయవంతంగా నిర్వహించి, కొనుగోలను పూర్తిచేయాలని సూచించారు,అలాగే ప్యాడి,పత్తి, సోయా, తదితర పంటల కొనుగోళ్ల విషయంలో ఇప్పటికే క్షేత్రస్థాయిలో సమావేశాలు నిర్వహించి సిబ్బందికి శిక్షణ తరగతులు ఇవ్వడం జరిగిందని, పూర్తి స్థాయిలో సిబ్బంది అందుబాటులో ఉంటూ కొనుగోలను నిర్వహించాలని ఆదేశించారు.కేజీబీవీ నీ ఆకస్మికంగా తనిఖీ చేసి స్టోర్ గది, టాయిలెట్స్, డైనింగ్ హాల్, కిచెన్ షెడ్, పరిసరాలను పరిశీలించారు, పిల్లలకు హెల్త్ ఎడ్యుకేషన్ న్యూట్రిషన్ సానిటేషన్ లపై అవగాహన కల్పించి సిబ్బంది షెడ్యూల్ ప్రకారం పై కార్యక్రమాలు నిర్వహించాలని, నూతన విద్యా విధానం డిజిటల్ తరగతులు ప్రతి సబ్జెక్టు పై పట్టు సాధించే విధంగా విద్యార్థులకు అవసరమైన విద్య బోధనలు ప్రత్యేక తరగతులు నిర్వహించాలనీ సూచించారు,ఆయన వెంట స్థానిక తహసిల్దార్ నరేష్ ,సంబంధిత సిబ్బంది ఉన్నారు.

## పేదల తిరుపతిగా ప్రసిద్ధికెక్కిన కలియుగదైవం కురుమూర్తి స్వామి.





తొలి సమయం, వనపర్తి నవంబర్ 12కురుమూర్తి స్వామి కొలిచిన వారికి కొంగుబంగారం కురుమూర్తి రాయుడు.సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి మాజీ మంత్రివర్యులు.కురుమూర్తి స్వామి జాతర బ్రహ్మోత్సవాల సందర్భంగా గౌరవ నిరంజన్ రెడ్డి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ మర్యాదలతో అధికారులు,అర్చకులు స్వాగతం పలికి స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు.ఈ సందర్భంగా గౌరవ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజల పాలిట ఆరాధ్యదైవం కురుమూర్తి స్వామి వారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు. కె.సి.ఆర్ గారి హయాములో ఆలయ అభివృద్ధి కోసం కృషి చేశారని ఇంకా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.గౌరవ నిరంజన్ రెడ్డి వెంట మిత్రులు, బి.ఆర్.ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు నందిమల్ల.అశోక్
జిల్లా మీడియా కన్వీనర్.

## శ్రీశైలం క్రూయిజ్ లాంచీ నీ సందర్శించిన మంత్రి జూపల్లి.





తొలి సమయం, వనపర్తి, నవంబర్ 12శ్రీశైలం వెళ్ళే భక్తులకు అన్ని సదుపాయాలు కల్పించండి జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ నీ ఆదేశించిన మంత్రి జూపల్లి
నేడు సోమశిల గ్రామంలో పర్యటించిన పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సోమశిల - శ్రీశైలం క్రూయిజ్ లాంచీనీసందర్శించారు. శ్రీశైలం వెళ్ళే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సదుపాయాలు కల్పించాలని రెగ్యులర్ గా శ్రీశైలం కు లాంచీ నీ నడిపేలా చర్యలు తీసుకోవాలని నాగర్ కర్నూలు జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ గారినీ మంత్రి జూపల్లి ఆదేశించారు.

### మేడారంలో పర్యటించిన మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్..





తొలి సమయం, మహబూబాబాద్ నవంబర్ 12: ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో శ్రీ సమ్మక్క, సారలమ్మను రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, దనసరి అనసూయ సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ గార్లతో కలిసి దర్శించుకున్న మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు శ్రీ పోరిక బలరాం నాయక్ గారు...కోట్లాది భక్తుల కొంగుబంగారమైన మేడారం శ్రీ సమ్మక్క, సారలమ్మ ప్రాంగణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి, పనుల పురోగతిపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు...

## వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెబ్బేరు ఎమ్మార్వో కు వినతి పత్రం



తొలి సమయం పెబ్బేరు నవంబర్ 12 పెబ్బేరు మండలంలోని యాక్సిడెంట్లో గాయపడిన తోమాల పల్లి కూలీలకు పరిహారం ఇవ్వాలని నేడు పెబ్బేరు మండల తహసిల్దార్ గారికి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. నవంబర్ ఆరవ తేదీ నాడు తోమాలపల్లి గ్రామం లో వ్యవసాయ కూలీలకు పనులు లేకపోవడం మూలంగా ఆటో ద్వారా పత్తి తీత కోసం బోరెల్లి గ్రామానికి 15 మంది దళిత పేద కూలీలు పెబ్బేరుహైవేమీదుగావెళు తున్నసందర్భంలో మైనర్ బాలిక కారునడుపుకుంటూఎదురుగా ఆటోను, కారు ఢీకొట్ట గా 15 మంది కూలీలకు కాళ్లు చేతులు విరగటంనడుములకు గాయాలు కావటం జరిగింది . వీరితోపాటు ఆటో డ్రైవర్ రవి కూడా తల పగలడం జరిగింది. రోజు కూలి పని చేసుకుంటేనేబ్రతుకుతెరువున్న ఈ కూలీలకు నేటికీ ప్రభుత్వం నుంచి పరిహారము రాకపోవడం, మరియు ఇప్పటి కూడా తాసిల్దారు గానీ ఆర్డీవో గారిని పరామర్శించని కూడా లేదు.కాబట్టితక్షణమేతోమాలపల్లి గ్రామాన్ని సందర్శించి ప్రభుత్వపరంగా సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారానైనా తీవ్రంగా గాయపడ్డ అక్కమ్మ మరియు ఆటో డ్రైవర్ రవికి 50 వేల రూపాయల చొప్పున మరియు కాళు చేతులకు నడుములకు తీవ్ర గాయాలైన మిగిలిన 13 మంది కూలీలకు ఒక్కొక్కరికి 25 వేల రూపాయల పరిహారం చెల్లించాలని ఎమ్మార్వో గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. వినతి పత్రం ఇచ్చిన వారుయమఆంజనేయులు( తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘంజిల్లాకార్యదర్శి )మరియు ఎస్ అజయ్ (వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు), ఎండి మహబూబ్ బాషా (జిల్లా ఉపాధ్యక్షులు) ఆర్. దేవన్న జిల్లా ఉపాధ్యక్షులు, ప్రసాదు జిల్లా సహాయ కార్యదర్శి, జయ రాములు జిల్లా నాయకులు,
ఎల్లస్వామి, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అమర జ్యోతి కేంద్రాన్ని త్వరలో ప్రారంభించాలి



తొలి సమయం, వనపర్తి, నవంబర్ 12సీఎం రేవంత్ రెడ్డి ని కలిసి విజ్ఞప్తి చేస్తా డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్అమర వీరుల స్మారక అమర జ్యోతి కేంద్రాన్ని సందర్శించిన చిన్నారెడ్డి హైదరాబాద్ లో రాష్ట్ర సచివాలయం ఎదురుగా నిర్మించిన అమరవీరుల స్మారక అమర జ్యోతి కేంద్రాన్ని వెంటనే ప్రారంభించాల్సిన ఆవశ్యకత ఉందని, అందు కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారి ని త్వరలో కలిసి విజ్ఞప్తి చేస్తానని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అన్నారు.బుధవారం అమర వీరుల స్మారక అమర జ్యోతి కేంద్రాన్ని చిన్నారెడ్డి సందర్శించారు.తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం అమరులైన 1969 తొలి దశ, 2000 -14 మలి దశ ఉద్యమకారుల స్మారకం కోసం నిర్మించిన అమర జ్యోతి కేంద్రం ప్రారంభానికి సిద్ధంగా ఉందని చిన్నారెడ్డి తెలిపారు.అమర జ్యోతి కేంద్రాన్ని ప్రజల సందర్శనం కోసం వెంటనే ప్రారంభించాల్సిన ఆవశ్యకత ఉందని చిన్నారెడ్డి అభిప్రాయపడ్డారు. ఈ ప్రాంగణంలో భారీ సమావేశ మందిరం, క్యాంటీన్, విశాలమైన ప్రదేశం, ఎస్కాలెటర్స్ ఉండటాన్ని చిన్నారెడ్డి గమనించారు.అమర వీరుల స్మారక కేంద్రం నిర్మాణానికి ప్రణాళిక రూపోందించిన ప్రముఖ శిల్పి ఎం. వీ. రమణా రెడ్డి అమర జ్యోతి ప్రాంగణాన్ని దగ్గర ఉండి చిన్నారెడ్డి కి వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ భాషా సాంస్కృతిక మండలి ఫౌండర్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ గంటా జలంధర్ రెడ్డి కూడా పాల్గొన్నారు.

### పొలాల్లో దొరికిన వేలాది కోళ్లు.. విచారణలో వెలుగులోకి కొత్త కోణం!

**ఎల్కతుర్తి-సిద్దిపేట జాతీయ రహదారి పక్కన పొలాల్లో దొరికిన వేలాది నాటుకోళ్లు**

**నాలుగు రోజుల క్రితం ఈ కోళ్లను యజమాని**


**ఉద్దేశపూర్వకంగా వదిలినట్లు గుర్తించిన పోలీసులు**

**బీమా డబ్బుల కోసం యజమాని కోళ్లను వదిలాడని పోలీసుల నిర్ధారణ**



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి-సిద్దిపేట జాతీయ రహదారిపై నాలుగు రోజుల క్రితం వేలాది నాటుకోళ్లు కనిపించిన విషయం విదితమే. ఎల్కతుర్తి మండల కేంద్రంలోని పొలాల్లో 2,000కు పైగా కోళ్లు ఒక్కసారిగా ప్రత్యక్షం కావడంతో కలకలం రేగింది. కోళ్లు పొలాల్లో తిరుగుతుండడంతో చాలామంది వాటిని పట్టుకుపోయారు. అయితే, ఈ కోళ్లు అక్కడ కనిపించడానికి కోళ్ల ఫారమ్ యజమాని కారణమని పోలీసుల విచారణలో తేలింది.బీమా సొమ్ము కోసమే కోళ్ల ఫారమ్ యజమాని నాటుకోళ్లను వదిలినట్లు పోలీసులు నిర్ధారించారు. గుర్తుతెలియని వ్యక్తులు కోళ్లను వదిలి వెళ్లారని కేసు నమోదు చేసుకున్న పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేశారు. స్థానికులంతా రోడ్డు మీద దొరికిన కోళ్లను తీసుకువెళ్లడంతో, అవి ఎక్కడి నుంచి వచ్చాయో తెలియని పరిస్థితుల్లో వైద్య శాఖ అధికారులు కూడా హెచ్చరికలు జారీ చేశారు. ఆ కోళ్లను తినవద్దని ఆదేశాలు జారీ చేశారు. పూర్తిస్థాయిలో దర్యాప్తు చేయగా అసలు విషయం వెలుగులోకి వచ్చింది. దీనికి యజమాని కారణమని తేలింది.

# నల్లమలలో జంగిల్ సఫారీ.. అందమైన అడవులు, వన్యమృగాలు.. ఇంకెన్నో అద్భుతాలు






నల్లమల అడవి సుమారు 10 వేల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో కృష్ణా -పెన్నా నదుల మధ్య ప్రాంతంలో విస్థరించి ఉంటుంది.తూర్పు కనుమలలో నల్లమల అడవులు ఒక భాగం. పల్నాడు జిల్లా లోని గుత్తికొండ నుండి నల్లమల అడవులు ప్రారంభమౌ తాయి. నల్లమల మధ్యభాగం లోని నాగార్జునసాగర్ - శ్రీశైలం టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ దేశంలోనే రెండవ అతిపెద్ద పులుల అభ్యయారణ్యం. దీనిపరిధి సుమారు 3 వేల ఐదు వందల చదరపు కిలోమీటర్లు. ఇక్కడ దాదాపుగా 73 వరకు పులులు వందల సంఖ్యలో చిరుత పులులు,ఎలుగుబంట్లు ఉన్నాయని ఫారెస్ట్ అధికారులు తెలియజేశారు. నల్లమలమరోవైపు నల్లమల అభయారణ్యంలో జీవ వైవిధ్యంపై శాస్త్రవేత్తల పరిశోధనలు జరుపుతున్నారు. సున్నిపెంటలోని బయోడైవర్సిటీ కేంద్రంగా ఈ పరిశోధనలు సాగుతున్నాయి. గత కొంత కాలంగా నల్లమలలో వన్యప్రాణుల సంతతి పెరుగుతూ వస్తోంది. దట్టమైన అడవులు కూడా విస్తరిస్తున్నాయని రికార్డులు స్పష్టం చేస్తున్నాయి. ప్రపంచం లో మరెక్కడా లేనటువంటిది,కేవలం నల్లమల అడవులలో మాత్రమే కనిపించే అరుదైన మూషిక జింక నల్లమల అడవుల ప్రత్యేకం.ఇవి మూడు సెంటీమీటర్ల నుండి ఎనిమిది సెంటీమీటర్ల వరకు పెరుగుతాయి.రెండు నుండి మూడు కిలోలు మాత్రమే బరువు పెరుగుతాయి.వీటిని అధికారులు అంతరించిపోయిన జాతిగా నమోదు చేశారు.ఐతే అనూహ్యంగా గడచిన ఐదేళ్ళలో తొలిసారి మూషిక జింకలను మళ్ళీ గుర్తించారు.ఇంకా జింకలు ,కణితి లు, సాంబార్ డీర్ లు ,దుప్పులు ,కొండగొర్రెలు ఇక్కడ ఆవాసం ఏర్పరచుకొన్నాయి. నల్లమలలో అత్యంత అరుదైన శ్రీలంకన్ ప్లైయింగ్ స్నేక్, అరుదైన జాతికి చెందిన గద్ద లను ,వందలాది రకాల సాలీడు లను మరెన్నో రకాల అరుదైన కీటకాలను శాస్త్రవేత్తలు నల్లమల అభయారణ్యంలో కనుగొన్నారు.వీటిలో మెటోక్రొమాస్టిస్ నైగ్రోఫి యొరేటో, మారస్ శ్రీశైల యెన్సిస్(సాలీడు), నాగార్జునసాగర్ రేజర్(పాము), స్లెండర్ కోరల్ స్నేక్ (పాము), ఫ్రీనికస్ ఆంధ్రాయెన్సిస్(సాలీడు), పోయిసిలోథీరియా నల్లమలైయెన్సిస్(సాలీడు), సిరాప్టిరస్ లాటిప్స్ (కీటకాలు), డారిస్తీన్స్ రోస్ట్రాటస్(గొల్లభామ), శ్రీలంకన్ ఫ్లైయింగ్ స్నేక్, టు స్పాటెడ్‌బార్బ్ అనే అరుదైన చేప, నీటి పిల్లులు, కొండ గొర్రెలు ముఖ్యమైనవి. నల్లమలలో మొత్తం సుమారు 55 క్షీరద జాతులు,200 పైగా పక్షుల రకాలు, 18 రకాల ఉభయచర జీవులు, సరీసృపాలు, లక్షకు పైగా కీటక జాతులు ఉన్నాయి.ఇంతటి సుందరమైన నల్లమలలో విహరించి సందర్శకులకు అడవుల ప్రాముఖ్యత పర్యావరణ పరిరక్షణ గురించి తెలుసుకోవడం తో పాటు వారికి వినోదం , విజ్ఞానం కూడా అందించాలనే లక్ష్యంతో అటవీ శాఖ, ఆంధ్రప్రదేశ్ ఎకో టూరిజం సంయుక్తంగా ఏర్పాటు చేసిందే తుమ్మలబయలు లోని జంగిల్ సఫారీ. జులై ఆగస్ట్ నెలలు మినహా మిగతా రోజులలో ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు సఫారీ అందుబాటులో ఉంటుంది. ఒకేసారి ఆరుగురిని వాహనంలో తీసుకెళ్తారు. ఆరుగురికి కలిపి ప్యాకేజీ ధర రూ.2400గా ఉంది. సందర్శకులు ఆన్ లైన్ లో గానీ,ఆఫ్ లైన్ లో గానీ టికెట్లు పొందవచ్చు.

జులై ఆగస్ట్ నెలలు మినహా మిగతా రోజులలో ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు సఫారీ అందుబాటులో ఉంటుంది. ఒకేసారి ఆరుగురిని వాహనంలో తీసుకెళ్తారు.నల్లమల లో జంగిల్ సఫారి.అడవులు,అడవి జంతువుల గురించి వినడమే తప్ప ప్రత్యక్షంగా చూడాలని కలలు కనే వారి కోసం ఏ.పి ఫారెస్ట్ అండ్ ఏ.పి ఎకో టూరిజం శాఖలు సంయుక్తంగా దోర్నాల-శ్రీశైలం రోడ్డులోని తుమ్మలబయలు వద్ద జంగిల్ సఫారీని ప్రారంభించింది.

రెండు గంటల పాటు సాగే ఈ సఫారీలో ఎన్నో మధురస్మృతులు మీ సొంతం చేసుకోవచ్చు.పెద్ద పులి మీ ప్రక్కనుండే వెళ్ళొచ్చు, చిరుత పులి మీ వాహనం పై దూకవచ్చు, ఎలుగు బంటి వెక్కిరించవచ్చు,మూషిక జింక మురిపించవచ్చు. అంతటి అద్భుత అవకాశాన్ని మీకు కల్పిస్తుంది తుమ్మలబయలు లోని నల్లమల అడవులు జీవవైవిధ్యానికి చిరునామ. ఎత్తైన కొండలు, పాతాళాన్ని తలపించే లోయలు ,మహావృక్షాలు, ఔషధ మొక్కలు,పచ్చికబయళ్ళు, పారే శెలయేళ్ళు, వన్యప్రాణులు, కరమృగాలు, పక్షులు ,కీటకాల తో పాటు వేలాది జీవజాతులతో అలరారే అందమైన అడవి.

# మెదక్ కోట చరిత్ర ప్రసిద్ధమైనవి



మెదక్ కోట ఒక వారసత్వ నిర్మాణం మరియు మెదక్ పట్టణం యొక్క ప్రసిద్ధ పర్యాటక ఆకర్షణ. ఈ కోట తెలంగాణ ప్రాంతంలో చారిత్రక మరియు నిర్మాణ ప్రాముఖ్యతను కలిగి ఉంది. మెదక్ కోట ఒక కొండ పైభాగంలో గూడు కట్టుకునే భారీ నిర్మాణం.ఈ అపారమైన కోట సుమారు 800 సంవత్సరాల క్రితం మెదక్ లో నిర్మించబడింది, ఇది అప్పటి జిల్లాకు ప్రధాన కార్యాలయంగా ఉంది. ఈ కోట దాని విలక్షణ నిర్మాణంతో ఒకరి దృష్టిని కలిగి ఉంది .12 వ శతాబ్దంలో కాకతీయ పాలకుడు ప్రతాపా రుద్ర హయాంలో ఈ కోట నిర్మించబడింది మరియు దీనిని మొదట తెలుగులో 'మెతుకుదుర్గం' అని పిలిచేవారు. ఇది కాకతీయులకు మరియు తరువాత కుతుబ్ షాహిలకు కమాండ్ పోస్టుగా పనిచేసింది. ఈ కోటలో కుతుబ్ షాహిస్ నిర్మించిన ప్రాంగణంలో 17 వ శతాబ్దపు మసీదు, అలాగే ధాన్యాగారాలు ఉన్నాయి.

**ముఖ్యాంశాలు**

మీరు ఈ అందమైన కోట పైభాగానికి చేరుకోవాలనుకుంటే, 500 కంటే ఎక్కువ మెట్లు మీ కోసం ఎదురుచూస్తున్నందున మీరు మీ శక్తిని పెంచుకోవాలి. ఇది భూమట్టం నుండి సుమారు 90 మీటర్ల ఎత్తులో మరియు కొండ ప్రాంతంలో 100 ఎకరాలలో విస్తరించి ఉంది.మెదక్ కోటలో మూడు ప్రధాన ద్వారాలు ఉన్నాయి, అవి "ప్రథమ ద్వారం", "సింహ ద్వారం", ఈ ప్రవేశ ద్వారాల పైభాగంలో రెండు స్నార్లింగ్ సింహాలను కలిగి ఉంది, అయితే "గజద్వరం" లేదా ఎలిఫెంట్స్ ప్రవేశంలో రెండు ఏనుగులు గంభీరంగా ఇంటర్‌లాక్ చేయబడిన శిల్పం ఉన్నాయి.

ప్రధాన ద్వారం గొప్ప పాలకుడు శ్రీకృష్ణ దేవరాయ నిర్మించిన విజయనగర సామ్రాజ్యం యొక్క చిహ్నం అయిన డబుల్ హెడ్ "గండభేరుండం" ను కలిగి ఉంది. ఇక్కడ, ఒక 17 వ శతాబ్దపు ఫిరంగిని గుర్తించవచ్చు, ఇది 3.2 మీటర్ల పొడవు, దానిపై త్రిశూలం చెక్కబడి ఉంటుంది.ఈ కోట సహజ స్థలాకృతిని ఉపయోగించుకుంటుంది, ఎందుకంటే రాతి ఉపరితలం సహజ రక్షణను అందిస్తుంది. పురాతన మెదక్ కోటలో ఒక చిన్న సరస్సు, బారక్(సిపాయిలు ఉండే శాల)మరియు గిడ్డంగి కూడా ఉన్నాయి.


**ఎలా చేరుకోవాలి**

మెదక్ కోట మెదక్ పట్టణంలో ఉంది, ఇది హైదరాబాద్ నుండి రహదారి ద్వారా చేరుకోవచ్చు, ఇది దాదాపు 96 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఇది హైదరాబాద్ నగరం నుండి ఒకటిన్నర గంటల ప్రయాణంలో చేరుకోవచ్చు.

**ఎక్కడ ఉండాలి**


మెదక్ వద్ద హరితా వసతి గదులు మెదక్ కోట గోడలకు దగ్గరగా నిర్మించబడ్డాయి, అద్భుతమైన వారసత్వ నేపథ్యం మధ్య అసమానమైన వాతావరణాన్ని అందిస్తున్నాయి. ఇక్కడ చక్కగా నిర్వహించబడుతున్న హరితా హెరిటేజ్ హోటల్ సూట్లు వసతి కోసం ఈ హోటల్‌ను ఎంచుకునే పర్యాటకులకు గరిష్ట సౌకర్యాన్ని అందిస్తాయి.

# హనీమూన్‌కు వెళ్లాలనుకుంటే.. ఈ అందమైన దేశాలున్నాయి కదా..!









కొత్తగా పెళ్లైన జంటలు సమ్మర్లో హనీమూన్ వెళ్లాలనుకుంటున్నారా? విదేశాల్లో విహరించాలని ప్లాన్ చేస్తున్నారా.. అయితే ప్రపంచంలోనే ఈ సుందర ప్రదేశాల్లో మీకు నచ్చిన వాటిని సెలెక్ట్ చేసుకోండి.. మీ పార్ట్నర్‌తో రిలేషన్‌ను మరింత స్ట్రాంగ్‌గా మార్చుకోండి..

వేసవిలో హనీమూన్‌కు వెళ్లాలనుకుంటే.. ఈ అందమైన దేశాలున్నాయి కదా..!

నూతన వధూవరులు లేదా జంటలు వేసవిలో విదేశీ టూర్ ప్లాన్ చేస్తున్నట్లయితే ఇక్కడ పేర్కొన్న దేశాలను ఒకసారి పరిశీలించండి. ఈ దేశాల్లో మీ ఏకాంతానికి లోటుండదు. అలాగే అవి మీ ప్రియమైనవారితో పాటు మిమ్మల్ని మంత్రముగ్ధులను చేస్తాయనడంలో సందేహం లేదు. అక్కడి సందర్శనా స్థలాలు, ఉత్కంఠభరితమైన సహజ దృశ్యాలు, రోమన్ ఆర్కిటెక్చర్, శృంగారభరితమైన ప్రదేశాలు మిమ్మల్ని మరింత రెచ్చగొడతాయి. ఆ దేశాలేవో ఇక్కడ చూద్దాంపదండి.

ఇటలీ..ప్రపంచంలోని అత్యంత శృంగారభరితమైన గమ్యస్థానాల్లో ఇటలీ ఒకటి. ఇది ఐరోపాలోని అద్భుతమైన దేశం కూడా. ఇది నూతన జంటల ఏకాంతానికి తగిన ప్రదేశంగా చెప్పవచ్చు. ఇటలీలోని వెనిస్, మిలన్, ఫ్లోరెన్స్ వంటి అద్భుతమైన నగరాలు శృంగారభరితమైన గమ్యస్థానాలను కలిగి ఉంది.

మీరు భారతదేశం వెలుపల హనీమూన్ గురించి ఆలోచిస్తుంటే తప్పకుండా ఇటలీని ఎంచుకోవచ్చు. అలాగే, మే నుండి సెప్టెంబర్ వరకు ఇటలీని సందర్శించడానికి ఉత్తమ సమయం. దిల్లీ లేదా ముంబై నుండి ఇటలీకి నేరుగా వెళ్లొచ్చు.

గ్రీస్..గ్రీస్..గ్రీస్‌లో సుమారు 6 వేల వరకు అద్భుతమైన దీవులు ఉన్నాయి. వాటిల్లో 227 మాత్రమే నివాసయోగ్యమైనవి. అక్కడి క్రిస్టల్ క్లియర్ బీచ్‌లు, ఎత్తైన పర్వతాలు, బహుసుందరమైన రిసార్టులు, పురాతన శిథిలాలు తప్పకుండా ఆకట్టుకుంటాయి.

దీంతో ఈ ప్రదేశం కొత్త దంపతులకు విహరించడానికి చెప్పుకోదగ్గ విధంగా ఉంటుంది. ఇక్కడ ప్రైవసీ కోరుకునేవారికి ఎలాంటి ఇబ్బందులు ఉండవు. ఇది కూడా మే నుండి సెప్టెంబర్ వరకు సందర్శించడానికి ఉత్తమంగా ఉంటుంది. అక్కడ ఏథెన్స్, పార్థినాన్, మెటియోరా, మ్యూజియాలు, ప్లాకా, టెంపుల్ ఆఫ్ హెఫెస్టస్ ప్రధాన ఆకర్షణలు.

**స్పెయిన్..**

స్పెయిన్..స్పెయిన్ అన్యదేశ బీచ్‌లు, మంచు పర్వతాలు, ఆహ్లాదకరమైన రాత్రులకు ప్రసిద్ధి చెందింది. అక్కడ అనేక సందర్శనీయ ప్రదేశాలను చూడొచ్చు. స్పెయిన్‌లో మీ ప్రియమైనవారితో కలిసి లగ్జరీ హోటళ్లు లేదా రిసార్ట్‌ల్లో విడిది చేస్తే జీవితాంతం గుర్తుండిపోయే మధురక్షణాలు సొంతం చేసుకోవచ్చు. అవి జంటల విడిదికి సరైనవి. స్పెయిన్‌లోని ప్రతి టూరిస్ట్ స్పాట్ అద్భుతమైన డిజైన్, ఆర్కిటెక్చర్‌లు కలిగి ఉంటాయి. ఇది మే నుండి జూలై వరకు సందర్శించవచ్చు. అక్కడ టెనెరిఫే, కానరీ ఐలాండ్, మాడ్రిడ్, టోలెడో, కోస్టా గలీసియా, అలికాంటే ప్రధాన ఆకర్షణలుగా ఉన్నాయి. వాటిని తప్పక సందర్శించండి. (

**స్విట్జర్లాండ్..**

స్విట్జర్లాండ్..ప్రపంచంలోని అత్యంత ఆకర్షణీయమైన విదేశీ గమ్యస్థానాల్లో స్విట్జర్లాండ్ ముందువరుసలో ఉంటుంది. అది అద్భుతమైన ప్రకృతి దృశ్యాలకు, మైమరపించే హిమాలయ పర్వతాలకు ప్రసిద్ధి చెందింది. దీంతో ఇక్కడ హనీమూన్ చేసుకోవాలనుకునే జంటలు చాలా మంది ఉంటారు. అలాగే స్విట్జర్లాండ్ అద్భుతమైన సాహసయాత్రలకు కూడా పేరుగాంచింది. అక్కడ ట్రెక్కింగ్, మౌంటెనింగ్, బైకింగ్ వంటి సాహసాలు చేయొచ్చు.ఇది జూన్ నుండి సెప్టెంబర్ వరకు గొప్ప వీక్షణలను కలిగి ఉంటుంది. చూడాల్సినవాటిల్లో లూసర్న్ మ్యూజిక్ ఫెస్టివల్, జెనీవా, జ్యూరిచ్, లౌసాన్‌ను అస్సలు మిస్ చేసుకోవద్దు.

**లండన్..**

లండన్..ఇంగ్లండ్ రాజధాని లండన్ కొత్త దంపతులకే కాకుండా ఎవరికైనా ఇట్టే నచ్చుతుంది. ఈ నగరం ప్రధానంగా అనేక రోమన్ శైలి భవనాలను కలిగి ఉండటంతో చూడముచ్చటగా ఉంటుంది. ఇది ఏటా 15.3 మిలియన్ల అంతర్జాతీయ సందర్శకులను ఆకర్షిస్తుంది. దీంతో ఇది విదేశీ గమ్యస్థానాల్లో ఎలా ఉంటుందో మీరే అర్థం చేసుకోవచ్చు. లండన్‌ను సందర్శించడానికి మే నుండి అక్టోబర్ వరకు బాగుంటుంది. లండన్‌ను సందర్శించినప్పుడు లండన్ ఐ, టవర్ ఆఫ్ లండన్, బ్రిటిష్ మ్యూజియం, క్రిస్టల్ పార్క్, గోల్డర్స్ హిల్స్ పార్క్ వంటివి చూసి తీరాల్సిందే. ఇవన్నీ కొత్త జంటలకు మంచి వెకేషన్ అందించడమే కాకుండా వారు ఏకాంతంగా గడపడానికి గొప్ప పర్యాటక ప్రదేశాలుగా నిలుస్తాయి

దిన పత్రిక
తొలి సమయం

# శివ శక్తి రేఖ ఉండే శివాలయాలు ఏవి.. అవి ఎక్కడున్నాయంటే...





మన దేశంలోని అనేక శివాలయాలు జ్యోతిర్లింగాలతో సంబంధాలను కలిగి ఉన్నాయి. అందులోనూ రామేశ్వరం నుంచి కేదార్‌నాథ్ మధ్య ఏడు శివాలయాలున్నాయి. అవన్నీ ఒకే రేఖపై ఉండటం విశేషం. ఈ 7 శివాలయాలకు, జ్యోతిర్లింగాలకు ఉన్న సంబంధమేంటో ఇప్పుడు తెలుసుకుందాం.. భారతదేశంలో పూర్వకాలం నుంచి ఎన్నో పురాతన ఆలయాలు ఉన్నాయి. వాటి నిర్మాణాలు, అందులో కొన్ని రహస్యాలు ఇప్పటికీ మిస్టరీగానే మిగిలిపోయాయి. వాటిలో అన్నింటికంటే ముఖ్యమైనవి శివాలయాలు, జ్యోతిర్లింగాలు.

ఈ దేవాలయాల్లో అనేక రహస్యాలు దాగున్నాయి. ముఖ్యంగా ఉత్తరభారతంలోని కేదార్‌నాథ్ ఆలయం నుంచి దక్షిణ భారతదేశంలోని రామేశ్వరం మధ్య లోతైన రహస్యాలున్నట్లు పెద్దలు చెబుతారు. కేదార్‌నాథ్, రామేశ్వరం రెండూ కూడా శివాలయాలే. ఈ రెండు ఆలయాల మధ్య దూరం దాదాపు 2,382 కిలోమీటర్లు. ఈ రెండు జ్యోతిర్లింగాల మధ్య ఏడు శివాలయాలున్నాయి. ఇవి కేదార్‌నాథ్, రామేశ్వరాన్ని కలుపుతాయని చాలా మంది నమ్ముతారు.

ఈ ఏడు ఆలయాలు ఒకే సరళ రేఖలో ఉండటం గమనార్హం. అంతేకాదు పంచభూతాలు(అగ్ని, నీరు, గాలి, భూమి, ఆకాశం) అని పిలిచే 5 దేవాలయాలు కూడా ఉండటం మరో విశేషం. ఈ సందర్భంగా 7 శివాలయాలు కేదార్‌నాథ్ మరియు రామేశ్వరాన్ని ఎలా కలిపాయో ఇప్పుడు తెలుసుకుందాం...

**దాదాపు 4 వేల ఏళ్ల క్రితం..**

ఈ ఏడు శివాలయాలు ఒకే సరళరేఖలో ఉండటం యాదృచ్ఛికం అయితే కాదు. ఎందుకంటే ఈ శివాలయాలు దాదాపు 4 వేల సంవత్సరాల క్రితం నిర్మించబడ్డాయి. ఈ సమయంలో ఒక ప్రదేశం అక్షాంశం, రేఖాంశాలను కొలిచేందుకు టెక్నాలజీ అందుబాటులో లేవు. అయినా కూడా ఈ ఆలయాలు స్పష్టమైన సరళ రేఖలో నిర్మించబడ్డాయి.

ఈ ఆలయాన్నీ ఒకే వరుసలో ఉన్నాయి. ఇవన్నీ వేర్వేరు సమయాల్లో స్థాపించబడినవి. అయితే ఈ ఆలయాలు ఏమైనా ప్రత్యేకమైన ఆలోచనతో నిర్మించబడ్డాయా లేదా అది కేవలం యాదృచ్ఛికంగా జరిగిందా అనేది చెప్పడం కొంత కష్టం.

అయితే ఈ ఆలయాల నిర్మాణం జరిగినప్పుడు అక్షాంశ, రేఖాంశాలను బట్టి ఏడు శివాలయాలను 'శివశక్తి రేఖ' అని పేర్లతో పిలిచారు. ఈ రేఖకు ఒక చివర ఉత్తరాన కేదార్‌నాథ్, దక్షిణాన రామేశ్వరం జ్యోతిర్లింగాలు ఉన్నాయి. ఈ శివ రేఖ ఉత్తరం నుంచి దక్షిణాన్ని కలుపుతుంది.

**కేదార్‌నాథ్ ఆలయం..**

ఉత్తరాఖాండ్‌లోని రుద్ర ప్రయాగ్ జిల్లాలో కేదార్‌నాథ్ ఆలయం ఉది. ఈ ఆలయాన్ని అర్థ జ్యోతిర్లింగం అంటారు. ఈ ఆలయాన్ని జనమేజయుడు నిర్మించాడని, ఆది శంకరాచార్య పునర్నిర్మించాడని చెబుతారు. ఈ దేవాలయంలో భక్తులకు ఆరు నెలలు మాత్రమే దర్శించుకునందుకు అనుమతిస్తారు. మిగిలిన ఆరు నెలలు ఈ ఆలయ తలుపులు మూసుకునే ఉంటాయి. ఈ ఆలయం 79.0669 డిగ్రీల రేఖాంశంలో ఉంటుంది.

**కాళేశ్వరం..**

తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో గోదావరి నదీ తీరాన కాళేశ్వరాలయంలో త్రిలింగదేశంగా ఈశ్వరుడు పూజలందుకుంటున్నాడు. అంటే మూడు లింగాల భూమి అని అర్థం. ఇక్కడి రెండు శివ లింగాలు శివుడు మరియు యమ చిహ్నంగా పరిగణించబడతాయి.

**శ్రీకాళహస్తీశ్వర ఆలయం..**

ఈ దేవాలయం ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు జిల్లాలోని శ్రీకాళహస్తిలో ఉంది. ఇది తిరుపతి పుణ్యక్షేత్రం నుంచి దాదాపు 40 కిలోమీటర్ల లోపు దూరంలో మాత్రమే ఉంది. ఈ దేవాలయం పంచ భూతాలలో వాయు మూలాకానికి ప్రసిద్ధి చెందింది. ఈ ఆలయం 79.6983 డిగ్రీల రేఖాంశంలో ఉంది.

**ఏకాంబరేశ్వర ఆలయం..**

ఈ ఆలయంలో పరమేశ్వరుడు భూమి మూలక రూపంలో పూజలందుకుంటారు. ఈ శివాలయాన్ని పల్లవ రాజులు నిర్మించారని చరిత్ర ద్వారా తెలుస్తోంది. ఆ తర్వాత చోళులు, విజయనగర రాజులు దీన్ని మెరుగుపరిచారు. ఈ ఆలయం 79.42'00' రేఖాంశంలో ఉంది.

**అరుణాచలేశ్వరుని ఆలయం..అరుణాచలేశ్వరుని ఆలయం..**

ఈ శివాలయాన్ని తమిళ రాజ్యానికి చెందిన చోళవంశస్తులు నిర్మించారు. ఈ ఆలయం 79.0677 డిగ్రీల రేఖాంశంలో ఉంది. ఇక్కడి శివుడిని పూజించడం వారికి అనేక శుభ ఫలితాలు కలుగుతాయని చాలా మంది నమ్ముతారు.

ఈ ఆలయం చుట్టూ గిరి ప్రదక్షిణలు చేయడం వల్ల శుభ ఫలితాలొస్తాయని పండితులు చెబుతారు. ముఖ్యంగా పౌర్ణమి తిథి వేళ ఇక్కడ ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

**నటరాజ ఆలయం..**

తమిళనాడులోని చిదంబరంలో ఉన్న ఈ శివాలయం ఖగోళ మూలాకానికి ప్రసిద్ధి చెందింది. ఇక్కడ శివుడిని నటరాజ రూపంలో కొలుస్తారు. ఈ ఆలయం 79.6935 డిగ్రీల రేఖాంశంలో ఉంది.

**రామేశ్వరం..**

రామేశ్వరంలోని ఈ ఆలయంలో శివలింగాన్ని శ్రీరాముడు ప్రతిష్ఠించాడని, ఈ ఆలయాన్ని పాండవులు నిర్మించారని చరిత్ర ద్వారా తెలుస్తోంది. ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఇది కూడా ఒకటి. ఈ ఆలయం 79.3174 డిగ్రీల %జు% రేఖాంశంలో ఉంది.

## ప్రతిరోజూ ఈ పనులు చేస్తే లక్ష్మీదేవిని ప్రసన్నం చేసుకోవచ్చు...!






మనలో ప్రతి ఒక్క వ్యక్తి మంచి ఆదాయం కావాలని కోరుకుంటాడు. అయితే లక్ష్మీదేవి అనుగ్రహం ఉన్న వారికి మాత్రమే వారి జీవితంలో భారీగా సంపద లభిస్తుంది. ఎందుకంటే సంపదకు దేవతగా లక్ష్మీదేవినే భావిస్తారు. హిందూ పురాణాల ప్రకారం, లక్ష్మీదేవి ఆశీస్సులు ఉండే వారికి తమ జీవితంలో ఎప్పటికీ ధనానికి, ధాన్యానికి కొరత అనేదే ఉండదు. అందుకే అందరూ లక్ష్మీదేవిని నిత్యం భక్తి శ్రద్ధలతో కొలుస్తారు. అయితే ఆ తల్లి ఎక్కువ సమయం ఒకే చోట ఉండదు. అందుకే ఆ లక్ష్మదేవి మీ ఇంట్లో ఎక్కువ సమయం ఉండేందుకు శాస్త్రాల ప్రకారం కొన్ని పనులు చేయాలి. అప్పుడే లక్ష్మీదేవి ప్రత్యేక అనుగ్రహం మీపై ఉంటుంది. మీ ఇంట్లో ఆనందం, శ్రేయస్సు కూడా ఉంటాయి.

శాస్త్రాల ప్రకారం తులసి దేవిని లక్ష్మీ స్వరూపంగా భావిస్తారు. తులసి మొక్క ఉన్న ఇంట్లో విష్ణుమూర్తి అనుగ్రహం కచ్చితంగా ఉంటుంది. అందుకే మీ ఇంట్లో తులసి మొక్కను నాటాలి. ప్రతిరోజూ తులసి మొక్కకు పూజ చేసి నీరు సమర్పించాలి. తులసిని ఇంటికి ఈశాన్య దిశలో నాటాలి. ఆదివారం, బుధవారాల్లో తప్ప తులసి మొక్కను తాకడం వల్ల మీ శరీరం శుద్ధి అవుతుందని, రోగాలు దూరమవుతాయని చాలా మంది నమ్ముతారు. తులసి దర్శనం వల్ల పాపాలు తొలగిపోతాయి. ఈ కారణంగా మీ ఇంటి ప్రాంగణంలో తులసి మొక్కను నాటాలి. శాస్త్రాల ప్రకారం, మీ ఇంట్లో ప్రతికూల శక్తులను తొలగించడానికి ఆవు పేడతో చేసి బెరణిపై ధూపం కాల్చాలి. ఆ పొగ ఇంట్లోని ప్రతి మూలకు చేరేలా చూడండి. ఈ పనిని ప్రతి మంగళవారం, గురువారం, శనివారం రోజున చేయాలి. దీని వల్ల మీ ఇంట్లో ప్రతికూల శక్తులు తొలగిపోయి సానుకూల వాతావరణం ఏర్పడుతుంది. అంతేకాదు మీ ఇంటి పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉంచుకోవాలి.దీపం వెలిగించాలి..లక్ష్మీదేవి ప్రత్యేక అనుగ్రహం కావాలనుకునే వారు ప్రతి శనివారం సాయంత్రం ఇంటి ప్రధాన ద్వారం దగ్గర అరలి చెట్టు కింద ఆవాల నూనె దీపం వెలిగించాలి. అరటి చెట్టు కింద దీపం వెలిగించిన తర్వాత ఆ చెట్టుకు మూడుసార్లు ప్రదక్షిణలు చేయాలి. ఇలా చేయడం వల్ల లక్ష్మీదేవి ప్రత్యేక అనుగ్రహం మీపై ఉంటుంది.శాస్త్రాల ప్రకారం, ప్రతి నెలా మీ వేతనంలో కొంత భాగాన్ని దేవుని పేరు మీద ఆలయానికి విరాళంగా ఇవ్వాలి. దీని వల్ల దేవుడి దయ మీపై ఉండేలా చేస్తుంది. మీ దగ్గర ఉన్న ఆదాయాన్ని కొంత భాగం సామాజిక సేవకు, మరికొంత భాగం ఖర్చులకు, పెట్టుబడులకు ఉపయోగించాలి.

## బద్రినాథ్ రహస్యాలేంటో తెలుసా... ఈ గుడిని 6 నెలల పాటు ఎందుకని మూసేస్తారంటే...

హిందూ మతాన్ని విశ్వసించే వారిలో ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఒక్కసారైనా ఛార్‌థామ్ యాత్రను చేయాలని కోరుకుంటారు. ఇప్పటికే ఏప్రిల్ మాసంలో ఈ యాత్రకు వేలాది మంది భక్తులు ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. ఈ చార్‌థామ్ యాత్రలోని పవిత్ర పుణ్యక్షేత్రాలలో బద్రినాథ్ ఒకటి. హిందూ పురాణాల ప్రకారం, శ్రీ మహా విష్ణువుకు సంబంధించిన ప్రధాన ప్రదేశం. బద్రినాథ్ విష్ణువుకు సంబంధించిన 24 అవతారాలలో ఒకటిగా పరిగణించబడుతుంది. ఇందులో నర, నారాయణు బ్ముషులే నివాసం ఉండేవారు.

హిందూ మత విశ్వాసాల ప్రకారం, నారాయణుడు ఈ ప్రాంతంలో నరునితో కలిసి తపస్సు చేశాడు. ఇదిలా ఉండగా బద్రినాథ్ ఆలయానికి సంబంధించిన ఎన్నో విశేషాలు.. వింతలు.. రహస్యాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం...

**మూడు ప్రధాన ద్వారాలు తెరచుకోవాలంటే...**

ఈ ఏడాది బద్రినాథ్ ఆలయ తలుపులు 27 ఏప్రిల్ 2023న తెరవనున్నారు. సాధారణంగా ఏ గుడి తలుపులైనా తాళపు చెవితో తెరుస్తారు. కానీ బద్రినాథ్ ఆలయ తలుపులు మాత్రం మూడు తాళాల ద్వారా తెరవబడుతుంది. ఇందులో మరో ఆసక్తికరమైన విషయమేమిటంటే.. ఈ మూడు కీలు ముగ్గురు వేర్వేరు వ్యక్తుల దగ్గర ఉంటాయి. స్థానికుల సమాచారం మేరకు.. ఒక తాళపు చెవి తెహ్రీ రాజ్ కుటుంబ పూజారి దగ్గర ఉంటుంది. మరో కీ బద్రినాథ్ ధామ్ మెహతార్ వద్ద ఉంటుంది. ఇంకో తాళపు చెవి హక్ భండారీ ప్రజల దగ్గర ఉంటుంది. ఈ గుడి తలుపులను కేవలం ఒక తాళపు చెవితో తెరవలేరు. మూడు తాళపు చెవులు ఉంటేనే ఈ బద్రినాథ్ ఆలయ తలుపులు తెరచుకుంటాయి.

**నెయ్యి చెక్కు చెదరకుండా ఉంటే...**




బద్రినాథ్ ఆలయ తలుపులు మూసివేయడానికి ముందు శ్రీ మహా విష్ణువు విగ్రహానికి నెయ్యి పూస్తారు. అనంతరం ఆరు నెలల తర్వాత ఈ ఆలయ తలుపు తెరిచినప్పుడు పండితులు మాత్రమే ముందుగా గుడిలోకి ప్రవేశిస్తారు. అప్పుడు విగ్రహానికి పూసిన నెయ్యి చెక్కు చెదరకుండా ఉండిపోతే దేశం సుభిక్షంగా ఉంటుందని నమ్ముతారు. మరోవైపు నెయ్యి తక్కువగా లేదా పొడిగా ఉంటే దేశంలో అధిక వర్షపాతం సంభవిస్తుందనడానికి సంకేతంగా భావిస్తారు.

ప్రతి సంవత్సరం బద్రినాథ్ ఆలయంతో సహా కేధారనాథ్, గంగోత్రి, యమునోత్రి ఆలయాల తలుపులు ఆరు నెలల పాటు భక్తుల దర్శనానికి నోచుకోకుండా మూసివేయబడతాయి. హిందూ మత విశ్వాసాల ప్రకారం, బద్రీనాథ్ విశ్వంలోని ఎనిమిదో వైకుంఠంగా పిలువబడుతుంది. ఇక్కడ శ్రీ మాహా విష్ణువు 6 నెలలు నిద్రపోతారు. మరో నెలలు మాత్రమే మేల్కొని ఉంటారు. అంతేకాదు శీతాకాలంలో విపరీతంగా మంచు కురవడం వల్ల ఈ ఆలయ తలుపులు మూసివేయబడతాయి.

**బద్రినాథ్ యాత్ర వల్ల కలిగే ప్రయోజనాలు..**

బద్రినాథ్ ఆలయం ఉత్తరాంచల్‌లోని అలకానంద నది ఒడ్డున నర, నారాయణ అనే రెండు పర్వతాల మధ్య ఉంది.

## అయోధ్యకు వెళ్తే.. వీటిని చూడడం అస్సలు మిస్సవ్వొద్దు..!

యావత్ భారతదేశం దృష్టంతా అయోధ్య వైపే ఉన్నది. రామ మందిరం ప్రారంభోత్సవంతో పాటు రామ్‌లల్లా విగ్రహానికి ప్రాణ ప్రతిష్ఠ కనుల పండువలా సాగింది. ఎన్నో శతాబ్దాల భారతీయుల కల సాకారమైంది. ఈ క్రమంలో భారతంలో పండుగ వాతావరణం నెలకొన్నది. దాదాపు 500 సంవత్సరాల సుదీర్ఘ నిరీక్షణ అనంతరం ఆలయం రూపుదిద్దుకొని బాల రాముడు భక్తులకు సాక్షాత్కరించాడు. ఈ నేపథ్యంలో చాలా మంది రాముడి జన్మస్థలమైన అయోధ్యకు వెళ్లాలని భావిస్తుంటారు. అయితే, కేవలం అయోధ్యలో రామ మందిరమే కాకుండా ఇంకా ఎన్నో ప్రసిద్ధి ఆలయాలు, ప్రదేశాలు సైతం ఉన్నాయి. ఎవరైనా అయోధ్యకు వెళ్లేందుకు ప్లాన్ చేసుకుంటే ఈ ప్రాంతాలను సైతం చూడడం అస్సలు మిస్సవ్వొద్దు. అక్కడ ఏయే చారిత్రక, పర్యాటక ప్రాంతాలున్నాయో ఓలుక్కేద్దాం..!

**హనుమాన్ గర్హి...** అయోధ్యలో మరో చారిత్రాత్మక ఆలయం ఉన్నది. అదే హనుమాన్‌గర్హి. ఇక్కడ గుహ కూడా ఉంటుంది. ఇందులోనే హనుమంతుడు నివసిస్తున్నాడని ఇక్కడి ప్రజల విశ్వాసం. అందుకు అయోధ్యకు వెళ్లిన ప్రతి ఒక్కరూ హనుమాన్ గర్హిని సైతం తప్పక దర్శిస్తుంటారు. హనుమాన్ గర్హి ఆలయం నాలుగు వైపుల కోట ఆకారంలో ఉంటుంది. ప్రతి మూలలో వృత్తాకార ప్రాకారాలు కనిపిస్తాయి. ప్రధాన ఆలయానికి చేరుకోవడానికి 76 మెట్లు ఏర్పాటు చేశారు. ఇక్కడ హనుమంతుడు ఆరు అంగులాల ఎత్తులో బాలుడి రూపంలో కనిపిస్తాడు. తల్లి అంజనీదేవి ఒడిలో ఉన్నట్లుగా ఉంటుంది. హనుమంతుడిచే రామనామం రాయబడిన వెండి తులసీహారం అలంకరించి ఉంటుంది. ఆలయ గోడలపై హనుమాన్ చాలీసా శ్లోకాలు కనిపిస్తాయి. ఆలయంలో ఓ స్తంభం ఉంటుంది. దాన్ని విజయం స్తంభంగా పిలుస్తుంటారు. అయోధ్యలోని రామ మందిరాన్ని సందర్శించే భక్తులు ముందుగా హనుమాన్ గర్హిని దర్శించడం ఆనవాయితీ.

**కనక్ భవన్...** అయోధ్యలో రామాయణ కాలానికి చెందిన కనక్ భవన్ సైతం ఉంది. శ్రీరాముడు సీతాదేవిని వివాహమాడిన తర్వాత కైకేయి సీతాదేవికి కానుకగా ఇచ్చినట్లు స్థల పురాణం చెబుతున్నది. ఈ భవనం సీతారాముల ఆంతరంగీక భవనంగా ఉండేదని ప్రతీతి. అయోధ్యలో ఉన్న ఈ భవన్ అద్భుతమైన శిల్పకళా వైభవానికి నిదర్శనంగా నిలుస్తుంది. ఈ భవనంలో సీతారాముల విగ్రహాలుంటాయి. త్రేతాయుగం నాటి ఈ భవనం శిథిలావస్థకు చేరితే ద్వాపరయుగంలో శ్రీకృష్ణుడు స్వయంగా నిర్మించాడని చరిత్ర చెబుతున్నది. మధ్యయుగ కాలంలో విక్రమాదిత్య చక్రవర్తి, ఆ తర్వాత ఓర్చా రాణి వృషభాను కున్వారి పునరుద్ధరించినట్లు స్థల పురాణం చెబుతున్నది. గర్భాలయంలో సీతాదేవితో కలిసి శ్రీరాముడు దర్శనమిస్తాడు.

**సరయూ ఘాట్..** అయోధ్యకు వెళ్లే వారి తప్పనిసరిగా సరయూ ఘాట్‌ను తప్పకుండా సందర్శించాల్సిందే. ప్రతి సంవత్సరం రామనవమి, దీపావళి, విజయదశమి వంటి పర్వదినాలలో వేలాది మంది ప్రజలు సరయూ నది ఒడ్డుకు వస్తుంటారు. ఈ నది గురించి పురాతన హిందూ గ్రంథాల్లోనూ ప్రస్తావించారు. శతాబ్దాలుగా యాత్రికులు, పర్యాటకులను ఆకర్షిస్తోంది. అయోధ్య పట్టణాన్ని ఆనుకొని ప్రవహిస్తుంది. ఈ నదిలోనే రామలక్ష్మణులు అవతారాలు చాలించారని భక్తుల విశ్వాసం. ఈ నదిని గోగ్రానది అని సైతం పిలుస్తుంటారు.

**తులసీ భవన్..** రామచరితమానస్, హనుమాన్ చాలీసాను రచించిన గోస్వామి తులసీదాస్ జ్ఞాపకార్థం నిర్మించారు. తులసీ స్మారక్ భవన్‌లో అయోధ్య శోధ్ సంస్థాన్ (అయోధ్య పరిశోధన కేంద్రం)గా ఉంది. అయోధ్య నగరం సాంస్కృతిక, ఆధ్యాత్మిక, సాహిత్య సంప్రదాయాలను అధ్యయనం చేస్తుంది. అయోధ్యలో రామచరిత్ మానస్ రచయిత, సాధువు కవి గోస్వామి తులసీదాస్ జీకి అంకితం చేసిన స్మారక చిహ్నం కూడా కొలువై ఉంది.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST : MANDAL DIST : MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101